



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 254 | ది. 17-12-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 254 | Date : 17-12-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |




కొత్తగా నియామకమైన కానిస్టేబుళ్లకు మంగళగిరి 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండులో నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత -మంగళగిరి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :

## ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గేలా కార్యాచరణ

- ప్రివెంటివ్ హెల్త్ విధానాలపై ప్రత్యేక దృష్టి
- త్వరలో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు
- ప్రజారోగ్యంపై గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నతస్థాయి వైద్య సలహా బృందంతో సీఎం తొలి సమావేశం



**అమరావతి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన విధానాలను అవలంబిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవడం తోపాటు... నిపుణుల సలహాలను తీసుకోవాలని సీఎం సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సమీక్షించారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్ తో కలిసి వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం అమలు చేస్తోన్న సంజీవని సహా వివిధ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మెరుగైన ప్రజారోగ్య నిర్వహణకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్యారోగ్య రంగంలోని నిపుణులతో కూడిన 10 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. యూఎన్ఎయిడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీటర్ పాయిట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్, ఏఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్తి అహుజా, సైటెస్ ఛైర్ పర్సన్ రిజ్వాన్ కొయిటా, కోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ నాదముని, గేట్స్ ఫౌండేషన్ జినోమిక్స్ అండ్ ఎపిడామిలజీ డైరెక్టర్ డాక్టర్ గగన్ దీప్ కాంగ్, పబ్లిక్ హెల్త్ నిపుణురాలు మార్గరెట్ ఎలిజిబెత్, ఢిల్లీ ఎయిమ్స్ ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టాండన్ అత్యుతన్నతస్థాయి నిపుణుల సలహా బృందంలో ఉన్నారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందం సభ్యులు వర్చువల్ గా ఈ సమీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. ."వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తాం"అని సీఎం చెప్పారు.

**వైద్యారోగ్య రంగంలో టెక్నాలజీ వినియోగం..** "2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా మేం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉంది. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ఫైనాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలి. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలి. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నాం. వ్యాధుల బారిన పడి ఆ తర్వాత చికిత్స తీసుకోవడం కంటే..ముందుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ విధానాలపై దృష్టి పెట్టాలి. ఇలా చేయగలిగితే ప్రజల వైద్య ఖర్చులు చాలా వరకు తగ్గుతాయి. దీని ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుంది... ఆర్థిక వెసులుబాటూ కలుగుతుంది. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి నిపుణుల బృందం సలహాలు ఇవ్వాలని కోరుతున్నాం. ముంబైలో త్వరలో గ్లోబల్ ఏఐ కన్వెన్షన్ జరగబోతోంది...ఆ కన్వెన్షనులో వైద్యారోగ్యంలో టెక్నాలజీ వినియోగంపై ఏపీ ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలను ప్రదర్శించాలని ఆలోచన చేస్తున్నాం. దీనికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని నిపుణుల బృందాన్ని కోరుతున్నా. ప్రజల ఆరోగ్య డేటాను విశ్లేషించి ముందస్తుగానే తగిన నియంత్రణా చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. విధానాల రూపకల్పన ఒక్కటే సమస్యలకు పరిష్కారం కాదు. అది క్షేత్ర స్థాయిలో సమర్థంగా అమలు అయినపుడే అది విజయవంతం అవుతుంది. ఏడాదిలోగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సిద్ధం చేస్తాం. స్క్రీనింగ్ లో టాప్ 10లో ఉన్న రోగాలను గుర్తించి విశ్లేషించేందుకు ప్రయత్నిస్తాం. ఇటీవల గిరిజన ప్రాంతాల విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతను నేర్పేలా ఓ చిన్న కార్యక్రమం చేపట్టాం. వివిధ అంశాలకు ఆంధ్రప్రదేశ్ ఓ స్టార్టప్ ఏరియాగా ఉంటుంది. హెల్తీ,వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. నిపుణుల బృందం విలువైన సలహాలను ఏపీలో అమలు చేస్తాం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజారోగ్య సంరక్షణకు నిపుణుల బృందం సూచనలు..** ఈ సందర్భంగా నిపుణుల సలహా బృందంతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అలాగే ప్రజారోగ్యంలో వారి నుంచి సలహాలను కోరారు. ఈ నిపుణుల బృందం ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ సూచనలిచ్చింది. ప్రజారోగ్య పరిరక్షణ, ముందస్తు జాగ్రత్తలపై విలువైన సిఫార్సులు చేశారు. వైద్యారోగ్య రంగంలో నర్సులు, వైద్యులు అందుబాటులో

## తెలంగాణ అభివృద్ధికి రేవంత్ రెడ్డి టీమ్ కృషి భేష్
### సోనియాగాంధీ అభినందన



**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 విశేషాలను సోనియా గాంధీ కి తెలియజేశారు.ప్రజా పాలనలో గత రెండేండ్లుగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా, తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పనితీరు, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి నీ దూరదృష్టిని సోనియా గాంధీ అభినందించారు.తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, సోనియా గాంధీ ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీలో ఇక 6 జోన్లు, 2 మల్టీ జోన్లు..
### గెజిట్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం




**అమరావతి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికత, జోనల్ నిబంధనల్లో మార్పులొచ్చాయి. ఈ మార్పులను చేపట్టిన కేంద్ర ప్రభుత్వం... 1975 పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌ను సవరించింది.ఇది ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఆర్డర్. దీనిలో మార్పులు చేసిన కేంద్రం ఏపీలోని 26 జిల్లాలను లెక్కలోకి ఆరు జోన్లు విభజించింది. అలాగే.. ఈ ఆరు జోన్లనూ.. 2 మల్టీ జోన్లుగా విభజించింది. ఇందుకు సంబధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరణ ద్వారా ప్రత్యక్ష నియామకాల్లో స్థానిక కేడర్, జోనల్, మల్టీ జోనల్ వ్యవస్థపై స్పష్టత వచ్చింది. ఇకపై ఒకేచోట 7 సంవత్సరాలు చదివిన ప్రాంతాన్ని స్థానికతగా పరిగణిస్తారు.ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు జోన్ల వ్యవస్థ ఉంది. 26 జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత జోనల్ నియమాల్లో మార్పులు అవసరమయ్యాయి. ఈ పరిస్థితుల్లో కేంద్రం ఈ గెజిట్ జారీ చేసింది. మల్టీ జోన్-1లో.. జోన్-1, జోన్-2, జోన్-3 ఉంటాయి. మల్టీ జోన్-2లో జోన్-4, జోన్-5, జోన్-6 ఉంటాయి.

**మల్టీ జోన్-1 వివరాలు : జోన్-1:** శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం విశాఖపట్నం, అనకాపల్లి, మన్యం **జోన్-2:** అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ **జోన్-3: పశ్చిమ** గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్

**మల్టీ జోన్-2 వివరాలు : జోన్-4:** గుంటూరు, పల్నాడు, ప్రకాశం, బాపట్ల **జోన్-5: వైఎస్సార్** కడప, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య

**జోన్-6:** అనంతపురం, కర్నూలు, శ్రీ సత్యసాయి, నంద్యాల ఈ కొత్త జోనల్ వ్యవస్థ ద్వారా ఉద్యోగ నియామకాల్లో స్థానికులకు మరింత ప్రాధాన్యం లభిస్తుంది. కేంద్రం.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగాల పంపిణీ సమానంగా జరిగేలా చూస్తుంది. ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. గెజిట్ నోటిఫికేషన్‌లో చెప్పిన నిబంధనల ప్రకారం ఇకపై నియామకాలు జరుగుతాయి. ఈ మార్పులు రాష్ట్రంలోని యువతకు మేలు చేస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాత జోనల్ వ్యవస్థలో కొన్ని ప్రాంతాలు నష్టపోతున్నాయనే ఫిర్యాదులు ఉండగా, కొత్త వ్యవస్థ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సవరణను స్వాగతిస్తూ త్వరలో సంబంధిత జీవోలు జారీ చేయనుంది. ఉద్యోగ నియామక నోటిఫికేషన్లలో ఈ కొత్త జోనల్ నియమాలు అమలు అవుతాయి. ఈ గెజిట్ నోటిఫికేషన్ రాష్ట్ర ఉద్యోగ వ్యవస్థలో చారిత్రాత్మక మలుపు అని చెప్పవచ్చు. భవిష్యత్తులో ఏపీపీఎస్సీ, డీఎస్సీ వంటి నియామకాల్లో ఈ నిబంధనలు కీలక పాత్ర పోషిస్తాయి.

## ఆక్వా కల్చర్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం
### -రైతుల ఆదాయం పెంపే లక్ష్యం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆక్వా రంగం కీలకమైన ఆధారంగా మారిందని, ఆక్వా కల్చర్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం కృష్ణా జిల్లా పెనమలూరులోని మత్స్య శాఖ కార్యాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్ ల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు ఆక్వా రైతులపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, వాటిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటోందన్నారు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రొయ్యలకు ఉన్న నాణ్యత, విశ్వసనీయతపై విస్తృత ప్రచారం అవసరమని, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతుల పెంపు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నాణ్యతపై ప్రతి రైతు దృష్టి పెట్టాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందన్నారు. దేశ మత్స్యరంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 29 శాతం ఉందని తెలిపారు. చేపలు, రొయ్యల చెరువులకు సర్వే నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని సీఎం సూచించారని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 48 శాతం చెరువుల రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. గతంలో రైతులు చెరువుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించామని, చెరువులకు జియో ట్యాగింగ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆక్వారంగ సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఆక్వా రైతులకు రూ.800 కోట్ల విద్యుత్ రాయితీ అందించామని, దీన్ని రూ.1,200 కోట్లకు పెంచుతున్నామని, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే విద్యుత్ రాయితీ వర్తిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



**బీసీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని, కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు సహా డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలహీన వర్గాల ఎదుగుదల తెలుగుదేశం పార్టీ పాలనలోనే సాధ్యమైందని అన్నారు. గతంలో కులాల వారీగా వారి వృత్తుల ఆధారంగా పరికరాలు అందించి అభివృద్ధికి దోహదం చేశామని, 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం అనగారిన వర్గాల అభ్యున్నతిని పక్కనపెట్టిందని విమర్శించారు. కేవలం గొప్పలు చెప్పుకునేందుకు 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడు బీసీల అభ్యున్నతికి ఆహర్నిశలు శ్రమిస్తున్నారని, జనాభా దామాషా ప్రకారం ప్రతి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి వర్గాల అభివృద్ధికి వినియోగిస్తామని హామీ ఇచ్చారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు ఎక్కువగా ఉద్యోగాలు, మెడికల్ సీట్లు లభించాయని గుర్తు చేశారు. వైశ్యులను ఓబీసీలో చేర్చే అంశంపై కేంద్ర ప్రభుత్వంతో

## గత ప్రభుత్వం రాజకీయ కక్షల కారణంగా భూ సమస్యలు పెరిగాయి

- జిల్లాలోని 22ఏ భూ సమస్యలలో 90 శాతం ఈరోజే పరిష్కరిస్తాం
- ఏలూరులో మంగళవారం నిర్వహించిన 'మెగా 22ఏ భూ సమస్యల పరిష్కార వేదిక'లో ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్



**ఏలూరు, డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏలూరు జిల్లాలో 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిష్కార కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఏలూరు జిల్లా మార్గదర్శకం అవుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం 'మెగా 22ఏ భూ సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జేసి అభిషేక్ గౌడ, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రాజకీయ కక్షల కారణంగా రాష్ట్రంలో 22ఏ భూ సమస్యలు అతి పెద్ద సమస్యగా రూపొందాయని, ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశ్యపూర్వకంగా 22ఏ జాబితాలో చేర్చారని, గత ప్రభుత్వ నేతలకు అనుకూలంగా లేని వారి భూములను 22ఏ , చుక్కలు భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారన్నారు. దీనికారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో అతి పెద్ద సమస్యగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. 22ఏ కింద నమోదైన భూములలో జిరాయితీ భూములు ఉండడంతో సదరు భూ యజమానులు తమ భూములు అమ్ముకునేందుకు గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## వీక్ పాయింట్స్ పట్టేశారా... ఒకే టైం లో కేసీఆర్...జగన్

**హైదరాబాద్/విజయవాడ ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** తెలుగు నాట రాజకీయాలు ఒకే మాదిరిగా సాగుతున్నాయి. అధికార పక్షం తెలంగాణాలో ఏపీలో బలంగా ఉంది. మంచి జోష్ మీద కూడా ఉంది. ఏపీలో టీడీపీ కూటమి 2024లో అధికారంలోకి వచ్చింది. మూడు ప్రధాన పార్టీలు అయిన తెలుగుదేశం జనసేన బీజేపీ జత కట్టి మరీ అప్పటికి అధికారంలో ఉన్న వైసీపీని ఓడించాయి. ఇక తెలంగాణాలో చూస్తే కనుక 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. చిత్రమేంటి అంటే ఇక్కడ పొత్తులు లేవు, సింగిల్ గానే కాంగ్రెస్ పవర్ దక్కించుకుంది. బీఆర్ఎస్ బీజేపీ రెండూ కూడా విడిగానే పోటీ చేశాయి. త్రిముఖ పోరు అక్కడ సాగింది. 2028లో తిరిగి ఎన్నికలు ఉన్నాయి. ఆనాటికి ఏ రెండు పార్టీల మధ్య పొత్తులు కుదురుతాయి అన్నది కూడా తెలియకపోగా మరో ఒకటో రెండో కొత్త పార్టీలు కూడా రంగంలోకి దిగే చాన్స్ ఉంది అని అంటున్నారు

**ధీమాతోనే అంతా ..** ఇక చూస్తే మరో విషయం ఏంటి అంటే ఏపీ లో కూటమి పెద్దలు తాము ఏకంగా పదిహేనేళ్ళ పాటు అధికారంలో ఉంటామని చెబుతున్నారు. ఏపీలో సమగ్రమైన ప్రగతికి అయిదేళ్ళ సమయం చాలదని మరో రెండు టెర్ములు కావాలని కోరుతున్నారు. అలా తామే మళ్ళీ మళ్ళీ గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణాలో చూస్తే కనుక 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అనేక సార్లు ప్రకటన చేసి ఉన్నారు. అంతే కాదు తాను మళ్ళీ సీఎం అని ఆయనే ఫుల్ కాన్ఫిడెన్స్ తో ప్రకటిస్తున్నారు.



**రంగంలోకి విపక్షం...** ఇలా అధికార పక్షం అక్కడా ఇక్కడా పూర్తి ధీమాతో ముందుకు సాగుతూంటే రెండు చోట్ల విపక్షం తీరు ఇన్నాళ్ళూ కొంత స్తబ్దుగానే సాగింది. ఏపీతో పోలిస్తే తెలంగాణాలో బీఆర్ఎస్ జోరు చేసినా అసలైన నాయకుడు కేసీఆర్ మాత్రం కేరాఫ్ ఫాం హౌస్ గా ఇన్నాళ్ళూ ఉంటూ వచ్చారు. ఆయన చడీ చప్పుడూ రాజకీయంగా అయితే లేదు. ఇక ఏపీలో వైసీపీ క్యాడర్ ద్వారా ఆందోళనలు నిర్వహింపచేస్తూ జగన్ మాత్రం తాను తెర చాటునే ఉంటూ వస్తున్నారు. ఆయన సైతం కేరాఫ్ బెంగళూర్ గానే ఉంటున్నారు. అయితే 2026లోకి అడుగు పెడుతున్న వేళ అటు కేసీఆర్ ఇటు జగన్ రాజకీయ రంగంలోకి తిరిగి ఫుల్ యాక్టివ్ మోడ్ లో దిగబోతున్నారు అని అంటున్నారు. కేసీఆర్ అయితే అటు పార్టీతో ఇటు ఎమ్మెల్యేలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. దాంతో భారీ యాక్షన్ ప్లాన్ తో ఆయన తెలంగాణాలోని రేవంత్ రెడ్డి సర్కార్ ని ఢీ కొట్టేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అవుతున్నారు.

**జగన్ సైతం..** ఇక ఏపీలో జగన్ కూడా 2026 క్యాలెండర్ ని ఫుల్ గా వాడుకోవాలని చూస్తున్నారు. తన కాల్షీట్లు మొత్తం ఆ ఏడాదంతా ఇచ్చి మరీ జనంలోనే ఉండేలా పక్కా ప్లాన్ చేసుకుంటున్నారు. బస్సు యాత్రతో ముందు ప్రతీ జిల్లాలో క్యాడర్ ని పలుకరిస్తూ ప్రతీ నియోజకవర్గంలో గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ తెలుసుకుంటూ పార్టీని పటిష్టం చేసే ముమ్మర కార్యక్రమానికి జగన్ శ్రీకారం చుట్టబోతున్నారు.

**వీక్ నెస్ తోనే..** రాజకీయం ఎపుడూ ప్రత్యర్థి వీక్ నెస్ ని పట్టుకుంటేనే పండుతుంది. అదను కోసం చూసి బరిలోకి దిగడమే రాజకీయాల్లో అసలైన వ్యూహం. ఆ విధంగా చూస్తే ఇన్నాళ్ళూ సైలెంట్ మోడ్ లో ఉన్న కేసీఆర్ కానీ జగన్ కానీ ఇపుడు ఒక్కసారిగా జనంలోకి రావాలని అనుకోవడం వెనక ఆలోచనలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. ఈ ఇద్దరు అధినేతలు అధికారంలో ఉన్న ప్రభుత్వాల విషయంలో బలహీనతలను పట్టుకున్నారా అన్న డిస్కషన్ సాగుతోంది. అలాగే జనం పల్స్ కూడా తెలుసుకుంటూ తమకు అనుకూలంగా రాజకీయాన్ని తిప్పడానికి ఇదే తగిన సమయంగా భావించి ఫీల్డ్ లోకి దిగబోతున్నారా అన్నది కూడా చర్చగా ఉంది. ఏది ఏమైనా ప్రభుత్వం పట్ల ప్రజలలో ఎన్నో ఆశలు ఉంటాయి. అవి నెమ్మదిగా కాలంతో పాటుగా కరిగిపోతూ అసంతృప్తులుగా మారుతాయి. సరిగ్గా దానిని అంచనా వేసి ప్రతిపక్షం రంగంలోకి దిగితే పరిస్థితి వారికి సానుకూలం అవుతుంది. మరి రాజకీయ

## తిరువూరులో అడుగడుగునా ట్రాఫిక్ జామ్..




**తిరువూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పట్టణంలో నానాటికి పెరుగుతున్న వాహన రద్దీ.ప్రధాన కూడళ్ళలో ఇష్టారాజ్యంగా నిలుపుతున్న వాహనాలు.చలానా విధించే సమయంలో తప్ప ట్రాఫిక్ వేళల్లో కానరాని పోలీసులు.పాఠశాలలు,కాలేజీలు, కళాశాలలు వదిలే సమయాల్లో స్పోర్ట్స్ బైకులతో హల్చల్ చేస్తున్న "పోకిరిలు.వేళాపాళా లేకుండా పట్టణంలో దిగుమతులు చేస్తున్న ట్రాన్స్పోర్ట్ లారీలు.వన్ వే సైతం పట్టకుండా ఎదురెదురుగా వస్తూ ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న భారీ వాహనాలు.సాయంత్రం వేళల్లో బోసుబొమ్మ సెంటర్లో అడ్డంగా కళాశాల బస్సులు నిలుపుదల చేయడంతో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య.గతంలో కంటే పోలీస్ అధికారుల సంఖ్యను పెంచడంతో ట్రాఫిక్ సమస్యను నిర్మూలించేందుకు ఇప్పటికైనా తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్న పట్టణ ప్రజలు..

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం వితరణ



**అమలాపురం,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణంలో వెంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సుందరినీడి కాశీ విశ్వనాథం,దంపతులు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పేరూరి విజయలక్ష్మి తో కలిసి సుందరినీడి కాశీ విశ్వనాథం, కుసుమ, ప్రసాద్ దంపతులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శనం చేసుకుని ప్రసాద వితరణ చేపట్టారు.ప్రతి మంగళవారం భక్తుల విరాళములచే ప్రసాద వితరణ చేయబడును గోత్రనామములతో పూజ చేయబడును. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజేతలకు క్యాష్ బహుమతులు అందించిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు







**విస్సన్నపేట,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** తిరువూరు డివిజన్ టీచర్స్ మెన్ క్రికెట్ టోర్నమెంట్ ఐదు మండలాల క్రీడ టీమ్ లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం నందు జరిగాయి. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు నగదు బహుమతులు విన్నెర్స్ మరియు రన్నర్స్ కు అందించారు. ఏ కొండూరు మండలంకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రికెట్ మరియు త్రోబాల్ నందు విజేతలుగా నిలిచారు. వారితో పాటు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు కూడా నగదు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్, హెచ్ఎం శోభాలత, పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యలపై ఎస్సైతో చర్చించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు



**తిరువూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** తిరువూరు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సెక్టార్ వన్ఎస్సై శ్వేత కరిని తో ట్రాఫిక్ సమస్యలపై చర్చించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా పరిష్కరించాలి ముఖ్యంగా రోడ్లకు ఇరువైపులా వాహనాలు పార్కింగ్ చేయకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలి వ్యాపార సముదాయాల వద్ద తప్పనిసరిగా పార్కింగ్ మార్కింగ్ ఏర్పాటు చేసుకునేలా వ్యాపారస్తులకు తగుచూచన చేయాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు ఎస్సై కు తగు సూచన చేశారు



బందరు కోటలో ఉన్న ఏకాంబేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన బచ్చుల హరీష్ ను అభినందిస్తున్న బందరు నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు రేవు లక్ష్మణ్ కుమార్, మంగ దొడ్డి శ్రీనివాస్ రావు,కుంభం రాంబాబు, బోయిన అంతర్వేది, నేలపాల రామకృష్ణ, గంగుల నాంచారయ్య, దేవన బోయిన రామాంజనేయులు, బోయిన గంగరాజు తదితర యాదవ నాయకులు
–మచిలీపట్నం,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :

# దేశ స్థాయి మెడికల్ డివైసెస్ తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్ర సమాధానం



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** దేశంలో మెడికల్ డివైసెస్ తయారీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) స్కీమ్ పురోగతిపై రాజ్యసభలో ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నించారు.ఈ ప్రశ్నకు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ రాష్ట్ర మంత్రి అనుప్రియా పాటిల్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.ఆమె తన సమాధానంలో పీఎల్ఐ స్కీమ్ ప్రారంభమైనప్పటి నుంచి అనేక మెడికల్ డివైసెస్ తయారీ ప్రాజెక్టులు ఆమోదం పొందినట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టులు సీటీ స్కానర్లు, ఎంఆర్ఐ భాగాలు,డయాలిసిస్ పరికరాలు,వెంటిలేటర్లు, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, గుండె సంబంధిత వైద్య పరికరాల తయారికి సంబంధించినవిగా ఉన్నాయని వివరించారు. కేంద్రం ఇచ్చిన సమాధానంలో ముఖ్యంగా విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ లో పీఎల్ఐ స్కీమ్ కింద ఆమోదం పొందిన ప్రాజెక్టులు ఉన్నాయని స్పష్టం చేసింది. దీంతో దేశ స్థాయి మెడికల్ డివైసెస్ తయారీలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు పార్లమెంట్ వేదికగా నమోదు అయింది.ఎఎంటిజెడ్ ను 2016 ఏప్రిల్ 30న అప్పటి ముఖ్యమంత్రి, ప్రస్తుత సీఎం నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయగా,ఇది దేశంలోనే తొలి ప్రత్యేక మెడికల్ డివైసెస్ తయారీ హబ్‌గా గుర్తింపు పొందింది. ప్రస్తుతం ఇది వైద్య పరికరాల ఆవిష్కరణ, పరీక్షలు,తయారీకి ప్రధాన కేంద్రంగా కొనసాగుతోంది. అలాగే, 2023లో పీఎల్ఐ స్కీమ్‌లో తక్కువ అమ్మకాల పరిమితితో కేటగిరీ -B ప్రాజెక్టులను ప్రవేశపెట్టినట్టు మంత్రి తెలిపారు. ఈ మార్పుల తర్వాత మూడు అదనపు దరఖాస్తు దశలు నిర్వహించగా, ఈ స్కీమ్‌కు ఒక సంవత్సరం గెస్టేషన్ పీరియడ్ ఉండి, 2027 మార్చి వరకు కొనసాగనుంది అని పేర్కొన్నారు. మెడికల్ డివైసెస్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహంగా పిఆర్ఐపిస్కీమ్, మెడికల్ డివైసెస్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, అలాగే సిడిఎస్సిఒ ఆన్‌లైన్ లైసెన్సింగ్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బలోపేతం చేసినట్టు కూడా ఆమె తెలిపారు. ఈ ప్రశ్న ద్వారా ఎంపీ సానా సతీష్ బాబు, జాతీయ మెడికల్ డివైసెస్ విధానంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ప్రాధాన్యతను స్పష్టంగా పార్లమెంట్ రికార్డుల్లో నమోదు చేయించారు.

## బాలల సంరక్షణ కేంద్రాల్లో జిల్లా స్థాయి కమిటీ తనిఖీలు






**విజయవాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న నిర్మల శిశు భవన్, మాంగో హోమ్, బేతనీ హోమ్ మరియు దీపనివాస్ బాలల సంరక్షణ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ మరియు కమిటీ చైర్మన్ ఎస్.ఇలక్కియ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ తనిఖీలు నిర్వహించారు. ముందుగా నిర్మల శిశు భవన్ ను సందర్శించి అందులో ఉన్న ప్రత్యేక అవసరాల కలిగిన బాలలకు అందించే వైద్యం, ఆహారం, ఆరోగ్య పరిస్థితి గురించి జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు. ప్రతిరోజు ఆకుకూరలు, కూరగాయలు మరియు ప్రోటీన్స్ కలిగిన ఆహారం అందించాలని సూచించారు. కిచెన్, స్టోర్ రూమ్ లు మరియు మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి కేంద్రాలలో బాలలు ఆటలు ఆడుకోవటానికి అవసరమైన స్థలం ఉండాలని సూచించారు. రిజిస్టర్లను చెక్ చేసి, జువినెల్ జస్టిస్ చట్టం నియమ నిబంధనలు ప్రకారం అన్ని రిజిస్టర్లు ఉండేవిధంగా ఉండాలని ఆదేశించారు. తరువాత బాలలతో ముఖాముఖీ మాట్లాడి ఈ కేంద్రాలు అందిస్తున్న సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని బాలలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, వి.అన్నమణి, డా. మీనా, డా. సురేష్, కిరణ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రి కంచల ఎత్తిపోతల మరమ్మత్తులకై 15 కోట్ల నిధులు

- ఘనంగా సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు, రైతులు
- కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం
- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వేదాద్రి బి కంచల ఎత్తిపోతల పథకము మరమ్మత్తుల కోసం 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రైతులు, రైతు నేతలు మరియు కూటమి నేతలతో కలిసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం ఈ ప్రాంత రైతాంగానికి చిరకాల స్వప్నమని పేర్కొన్నారు.ఈ పథకానికి మరమ్మత్తుల నిమిత్తం 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లకు రైతుల తరఫున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. స్వీకారం చేసినఈ ఏడాది కాలంలో పలుమార్లు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) తో కలిసి సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించామని తెలియజేశారు. ముప్పాళ్ళ పి–4 కార్యక్రమంలో కూడా ముఖ్యమంత్రివర్యుల దృష్టికి రైతుల సమస్యలను తీసుకువెళ్లినట్లు వివరించారు.గత ఐదేళ్లుగా రైతుల బాధలు, వారి కన్నీళ్లు ప్రత్యక్షంగా చూశామని, ఈరోజు రైతన్న కళ్లల్లో ఆనందం కనిపిస్తుండటం ఎంతో ఆత్మసంతృప్తినిస్తోందని ఎమ్మెల్యే సౌమ్య గారు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఇది పూర్తిగా రైతు పక్షపాతి ప్రభుత్వమని స్పష్టం చేశారు. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది" అన్న భావనతో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో అనేక అధునాతన పద్ధతులను ప్రవేశపెట్టారని ప్రశంసించారు.త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసే దిశగా కొత్త కార్యాచరణ రూపొందిస్తున్నామని, అది అతి త్వరలో అమలులోకి రావాలని ఆకాంక్షించారు. రైతాంగ సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరించబడతాయని ఈ సందర్భంగా సౌమ్య భరోసా ఇచ్చారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 17 వేల ఎకరాల అయకట్టు సాగు జరుగుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్,మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, నీటి సంఘం అధ్యక్షులు, రైతు నేతలు కూటమి నేతలు,కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 61 సంవత్సరాల గ్రామపంచాయతీకి ఓసి రిజర్వేషన్ కు గ్రహణం



**విస్సన్నపేట,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆనాడు అమరజీవి పొట్టి శ్రీరాములు 1952 వ సంవత్సరంలో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆసువులు బాసిన చరిత్ర సర్వత్రా తెలిసిందే. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి నవ్యాంధ్రప్రదేశ్ వరకు ఎన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన ఎందరు ముఖ్యమంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్తు చైర్మన్లు జెడ్పీటీసీలు ఎంపీపీలు మారిన 1964 సంవత్సరం నుండి నేటి వరకు సుమారు 61 సంవత్సరాలుగా నరసాపురం గ్రామపంచాయతీ ఓసీ రిజర్వేషన్ సాధించుకోకపోవడం దురదృష్టకరమనే చెప్పాలి. రాజకీయ చైతన్యం కలిగిన నరసాపురం గ్రామం నందు జన్మించిన సాఫ్ట్వేర్లు దేశ విదేశాలలో పారిశ్రామిక సాంకేతిక ఆర్థిక రంగాలలో వెలుగొందటం జరుగుతోంది. 600 మంది విద్యార్థులతో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, ఒక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాథమిక పాఠశాలలు ఐదు ఉన్నా 6000 మంది జనాభా కలిగిన కలిగిన గ్రామపంచాయతీ ఓసి రిజర్వేషన్ కు నోచుకోక పోవటం మిలియన్ డాలర్ల ప్రశ్న గానే ఉన్నదని చెప్పవచ్చు. గురుకుల పాఠశాల నిర్మాణానికి పది ఎకరాలు స్థలం, 132 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పాటు 82 ట్రాన్స్ఫార్మర్లు గ్రామంలో 220 ట్రాన్స్ఫార్మర్లు రిపేరు సెంటర్ కొరకు ప్రయత్నిస్తున్న ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మూడు కోట్ల రూపాయల తో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయాన్ని దేశంలో మూడవ దేవాలయంగా నిర్మించడంతో సకల దేవతల విరాజిల్లుతున్న నరసాపురం గ్రామం దశాబ్దాలు గడుస్తున్న ఓసి రిజర్వేషన్లకు నోసుకోకపోవడం వెనక ఉన్న హస్తం ఎవరిది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది.

## శ్రీ వాసవీ క్షేత్రంలో ప్రారంభమైన ధనుర్మాస పూజలు



**పెడన,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలోని శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయం నందు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 18 రకముల ద్రవ్యములతో అభిషేకములు 150 భక్తుల పేర్లు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మాట్లాడుతూ ధనుర్మాసం నెల రోజులు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలతోపాటు వివిధ రకాల ప్రసాదాలు నివేదన జరుగుతుందని పూజలు వ్రాయించిన భక్తుల పేర్లు గోత్రనామాలు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో చదువుతారని డా. కొల్లూరి తెలియజేశారు. జనవరి 14వ తేదీన నిర్వహించు గోదాదేవి కళ్యాణంలో పాల్గొను ఆర్యవైశ్య దంపతులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయ దుర్గ సంయుక్త ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు తిరుప్పావై విష్ణు సహస్రనామం హనుమాన్ చాలీసా పారాయణలను అత్యంత భక్తి శ్రద్ధలతో చదివారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘంకు సంబంధించిన వివిధ విభాగల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏలూరు ఎంపీ నివాసంలో నారా లోకేష్



**ఏలూరు/ఢిల్లీ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఢిల్లీ పర్యటనలో ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సోమ వారం రాత్రి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాసానికి వచ్చారు. లోకేష్ తో పాటు వచ్చిన కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఇతర టీడీపీ ఎంపీలకు పుట్టా మహేష్ కుమార్ తన నివాసంలో డిన్నర్ ఏర్పాటు చేశారు. ఎంపీలందరితో కలిసి కాసేపు సరదాగా గడిపిన లోకేష్ డిన్నర్ ముగిసిన అనంతరం ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశయ్యారు.?ఈ సమావేశంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, సమస్యలపై ఎంపీలతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత వివిధ సమస్యలపై ఆర్థిక, వాణిజ్య, రైల్వే మంత్రులను కలిసిన విషయాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు తెలియచేశాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మరియు సహచర ఎంపీలు పాల్గొనడం జరిగింది.

## ప్రజలు తిరస్కరించిన మారని వైసీపీ నాయకుల బుద్ధి

- ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు



**నందిగామ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురించి మాట్లాడే అర్హత పచ్చని చెట్లను నరికి అమ్ముకున్న మీకు ఎక్కడిది అని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ని ఉద్దేశించి దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నాగేశ్వరరావు ఎమ్మెల్యే,ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ చేసిన వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తపరిచారు.నగరం నడిబొడ్డులో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తుంటే కోర్టుకెళ్లి నిలుపుదల చేయాలని చూసిన మీ కుయుక్తులు ప్రజలకు తెలుసు. వంద పడకల ఆసుపత్రి పేరుతో 25 లక్షలు కూడా చేయని భూమిని 60 లక్షలకు దోచుకోవాలని చూసిన మీ వక్రబుద్ధుని తెలుసుకున్న ప్రజలు ఓటుతో మిమ్మల్ని అధ: పాతాళానికి తొక్కారని నాగేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. మీకు చిత్తశుద్ధి ఉంటే జరుగుతున్న అభివృద్ధిని అంగీకరిస్తూ ప్రజల సంక్షేమానికై ప్రతిపక్షం పాత్ర నిర్వర్తించాలని నాగేశ్వరరావు వైసీపీ నాయకులకు హితువు పలికారు.

## కోనాయపాలెంలో రైతుల సంబరాలు



**నందిగామ/చందర్లపాడు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రైతుల సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు, కోనాయపాలెం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ పేర్కొన్నారు.చందర్లపాడు మండలంలోని కోనాయపాలెం గ్రామంలో రైతులు,కూటమి కార్యకర్తలతో కలిసి పీఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మంగళవారం ఘనంగా పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ వేదాద్రి–కంచన ఎత్తిపోతల పథకం మరమ్మతుల కోసం 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విఫ్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య,ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) లకు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని,ఇది పూర్తిగా రైతు పక్షపాతి ప్రభుత్వమని స్పష్టం చేశారు."రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది"అన్న భావనతో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో అనేక అధునాతన పద్ధతులను ప్రవేశపెట్టారని ప్రశంసించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,రైతులు, కోనాయపాలెం నీటి సంఘం అధ్యక్షులు షేక్ రహీం,కూటమి కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నందిగామ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ శివారు డివిఆర్ కాలనీలో గల మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్యానెల్ న్యాయవాది షేక్. అజాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ తో పాటుగా పలు చట్టాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి ఎల్ వి రవి , వాలంటీర్లు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పార్టీ కార్యకర్తలు అందరి సమక్షంలో వైఎస్ఆర్పిపి కేంద్ర కార్యాలయానికి సేకరించినటువంటి వినతి పత్రాలతో సోమ వారం ఒంగోలు లో జరిగిన మహా ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శులు మీర్జా శంషేర్ అలీ బేగ్, కె వి రమణారెడ్డి మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్
–ఒంగోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, డిసెంబర్ 16(వార్తా ప్రభ):**కోవెంట్రీ నగరంలో యూకే ఎన్ఆర్ఐ వింగ్ ఆధ్వర్యంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అడ్వాన్స్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్టీ అనుబంధ విభాగాల కోఆర్డినేటర్ అల్లూరి సంబశివ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమానికి విశేష శోభను చేకూర్చారు.యూకే ఎన్ఆర్ఐ అధ్యక్షులు డాక్టర్ చింతా ప్రదీప్ రెడ్డి, ఇతర ఎన్ఆర్ఐ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగనన్న జన్మదిన వేడుకలను అత్యంత ఉత్సాహంగా జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2029 ఎన్నికల్లో జగనన్న ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసేదే తమ ఏకైక లక్ష్యమని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.2029 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రి పదవిని జగనన్న కి బహుమతిగా అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం పార్టీ పట్ల యూకే ఎన్ఆర్ఐ విభాగానికి ఉన్న అచంచల నిబద్ధతను ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంయుక్త కార్యదర్శి బి.వి.ఆర్ మోహన్,వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘ నాయకులు, ఎన్నారైలు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి



**కూకట్ పల్లి,డిసెంబర్ 16(వార్తాప్రభ):**జిహెచ్ఎంసి పరిధిలో ఇటీవల ప్రకటించిన డివిజన్ల పునర్విభజనలో నెలకొన్న సమస్యలు, వాటికి పరిష్కారంగా తీసుకోవాల్సిన చర్యలు, అలాగే వార్డుల పునర్విభజనలో అవసరమైన మార్పులు, చేర్పులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కరన్ ని మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించి అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడారు.

## సింగరేణి సీఎండీగా కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ శ్రీ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు.శ్రీ డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యుల స్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.

## గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తుంది

**93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త**



**కూకట్ పల్లి, డిసెంబర్ (వార్తా ప్రభ):**గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తోందని కొల్లూరు .02, 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. బ్లాక్ లోని 901 నివాసి, సీనియర్ నాయకుడు, బ్లాక్ సభ్యుడు ఫిరోజ్ కుటుంబ సభ్యులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ వేడుకకు జయకుమార్ హాజరై ప్రార్థనలు చేసి ఫిరోజ్ దంపతులను శాలువతో సత్కరించారు. అన్ని మతాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన బిజెపి అధ్యక్షులు జితేందర్

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్,సాయి నగర్ బస్తీ లోనీ అంగన్వాడీ కేంద్రంను సందర్శించి వివిధ సమస్యల వివరాలను సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ సాయినగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రంను కిర్బీ షీట్లతో రూమ్ ఏర్పాటు చేసి వదిలేశారనీ,కరెంట్ వసతి లేక ఎండ వేడికి ఉబ్బరంతో చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు.వాష్ రూమ్ లేవు,అంగన్వాడీ కేంద్రం ముందర మస్కా కుంట చెరువు ఉండడం,ప్రహరీ గోడ లేక పోవడం ప్రమాదకరంగా ఉన్నదన్నారు,మస్కా కుంట చెరువు మొత్తం చెత్త,బురదతో ఆ ప్రాంతం దుర్వాసనతో ఉన్నదనీ,,చెరువు వద్ద పరిశుభ్రత పాటించకపోవడం,అక్కడ కనీస వసతులు లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నారన్నారు.కావున అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని,స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని సీఎం అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి,బీజేపీ



జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు,డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్,డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు శ్రీకాంత్,కార్తీక్,లోకేష్,నిఖిల్, నాగరాజు మరియు స్థానిక బస్తీ వాసులు,మహిళలు పాల్గొన్నారు.

## వార్డుల పేర్లు తప్పుగా ఉండటంవల్ల ప్రజలకు అర్థం కావడం లేదు

**సరి చేయాలని జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ రోజా**



**కూకట్ పల్లి,డిసెంబర్ 16(వార్తప్రభ):**జిహెచ్ఎంసి వార్డుల విభజన విషయంలో వార్డుల పేర్లు తప్పులుగా ఉండడం వార్డుల స్వరూపం ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలపకపోవడం. జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ రోజా దేవీ రంగారావు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 20 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్లను జిహెచ్ఎంసి లో విలీనం చేయడం అలాగే జిహెచ్ఎంసి లో ఉన్న 150 వార్డుల నుంచి 300 వరకు పెంచడం అలాగే వార్డులు విభజించినప్పుడు వార్డుల స్వరూపం మ్యాప్ లు ఇవ్వకపోవడం అలాగే వార్డులో ఉన్నటువంటి కాలనీల పేర్లు తెలుపుకోవడం కాలనీలో ఉన్నటువంటి ఇంటి నంబరు ఎక్కడి నుంచి మొదలై ఎక్కడికి ఎండ్ అవుతుందని తెలుపకపోవడం అలాగే నియోజకవర్గం బార్డర్లలో ఏ నియోజకవర్గ సంబందించిన బౌండరీస్ కూడా సరిగా తెలపకపోవడం ఇవన్నీ కూడా ప్రజలనీ చాలా అయోమయాన్నికి గురి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలోనే సుమారుగా 40% ఉన్న జనాభాన్ని జిహెచ్ఎంసి గా ఏర్పాటు చేయడం ఇంత తక్కువ వ్యవధిలో నవంబర్ 25 తేదీన కౌన్సిల్ ఏర్పాటు చేసి గవర్నమెంట్ కి పంపియ్యడం గవర్నమెంట్ అదే రోజు విలీనం చేస్తూ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం వెంటనే ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపడం ఆమోదించడం తర్వాత గవర్నమెంట్ 300 డివిజన్లుగా ఏర్పాటు చేయండని జిహెచ్ఎంసిని ఆదేశించడం వెంబడే 300 డివిజన్ల వార్డు హద్దులు చేయడం మొత్తం 15 రోజులలో చేయడం ఆ తర్వాత ఏడు రోజులు మాత్రమే ప్రజలకి అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వండని ఎంతవరకు సమంజసమని ఇప్పటికైనా ప్రభుత్వం జిహెచ్ఎంసి కమిషనర్ పూర్తిగా ప్రజలకి అర్థమయ్యే రీతిలో తెలియజేసి ఇంకా పది పదిహేను రోజులు సమయం ఇచ్చి సరియైన పద్ధతిలో చేయాల్సిందిగా కోరడం జరిగింది.శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి సర్కిల్ కి సంబంధించినటువంటి నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఆరు డివిజన్లో మూడు డివిజన్లో పేర్లు తప్పులుగా ఉండడం మిగిలిన మూడు డివిజన్లో సరిహద్దులు సరిగా చూపించకపోవడం ఒక కాలనీ ప్రజలను మూడు డివిజన్లోకి విభజించడం పక్కనున్నటువంటి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలను ఈ డివిజన్లోకి తీసుకున్నారా లేదా స్పష్టంగా తెలియజేయకపోవడం.డివిజన్ నెంబర్ 247 వివేకానంద నగర్ డివిజన్ సంబంధించినటువంటి వార్డు సరిహద్దులను కూకట్పల్లి నియోజకవర్గం సంబంధించిన ఇంటి నెంబర్ను సరిహద్దులుగా చూపించి అవార్డు ప్రజలను అయోమయానికి గురి చేయడం. డివిజన్ నెంబర్ 248 కమల ప్రసాద్ నగర్ డివిజన్ అని మీరు పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో కమల ప్రసాద్ నగర్ అనే కాలనీ లేకపోవడం సరిహద్దులను కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించినటువంటి ఇంటి నెంబర్ను లాగా చూపిస్తూ ప్రజల్ని అయోమయానికి గురి చేయడం. డివిజన్ నెంబర్ 244 భాగ్యనగర్ అని పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో భాగ్యనగర్ కాలనీ లేకపోవడం.డివిజన్ నంబర్ 243 హైదర్ నగర్ అని పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో హైదర్ నగర్ అని పేరు లేకపోవడం.కావున ప్రజల అభ్యంతరాలని స్వీకరించి మరొక్కసారి ఇప్పుడున్న వాట్ ఆఫీస్ లో కాలనీలా పేర్లు మరియు ఇంటి నెంబర్ల ప్రకారం మరియు మ్యాప్ లను స్పష్టంగా ప్రజలకి చూపించి చేయవలసిందిగా కోరుతున్నాము.

## స్వామి మాలకే అలంకరణ తెచ్చిన ప్రబుద్ధుడు

***వసూలు రాజా అరెస్టు రిమాండ్ కు తరలింపు***

***నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి అరెస్ట్.***




**తొర్రూర్ డిసెంబర్ 16(వార్తా ప్రభ)** తొర్రూర్ లో నమస్తే తెలంగాణ పత్రికలో పనిచేస్తున్న పోల్ రాజ్ అనే వ్యక్తి లక్ష రూపాయలు బాధితుల నుండి వసూలు చేయడం జరిగిందని తొర్రూర్ ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఎన్నికల



ఫ్లైయింగ్ స్క్వాడ్ అంటూ బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో ఈ వసూలు రాజాలపై ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా ఏ1గా ఉన్న సిగ్నేచర్ స్టూడియో యాంకర్ జాటోత్ ఉపేందర్ ను ఇదివరకే రిమాండ్ చేయగా పరారీలో ఉన్న తొర్రూరు నమస్తే తెలంగాణ విలేకరి అయిన చెడుపాక పోల్ రాజు పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వ్యక్తి ఇతను తొర్రూరు బస్టాండ్ లో కార్గో సెంటర్ నడుపుకుంటూ నమస్తే తెలంగాణ పత్రికలో పనిచేస్తున్నాడు. ఈ నిందితున్ని మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగిందని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసిన పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ అన్నారు. అదేవిధంగా ఇట్టి కేసులో లోతైన విచారణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## బుగ్గపాడులో మౌలిక వసతులు పూర్తి చేయండి: ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ , డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని బుగ్గపాడు పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన మంగళవారం నాడు టిజిఐఐసి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. బుగ్గపాడులోని 200 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు, తెలంగాణా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్, ఎంఎస్ ఎంఇ జోన్ లను టిజిఐఐసి ఏర్పాటు చేసింది. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకొస్తున్నందున త్వరితగతిన ఏర్పాట్లన్నీ పూర్తిచేయాలని శ్రీధర్ బాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులో జనవరిలో పరిశ్రమల నిర్మాణాలు మొదలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. మెగా ఫుడ్ పార్కుకు కేటాయించిన 60 ఎకరాల్లో యూనిట్ల నిర్మాణాలను ప్రారంభించేలా భూకేటాయింపులు పొందిన వారిని కోరాలని తెలిపారు. తెలంగాణా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ను 80 ఎకరాలు, ఎంఎస్ ఎంఇ జోన్ ను 60 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో కొత్తగా వ్యవసాయ, అక్వారంగ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. సమావేశంలో టిజిఐఐసి ఎండి శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, డైరెక్టర్ (ఇన్ వెస్ట్ మెంట్స్) మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**వేములవాడ, డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ పట్టణ శాఖ నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జనగామ కనుకసేను నాయీ, ఉపాధ్యక్షులుగా ఎలగందుల దేవయ్య నాయీ, గౌరవ అధ్యక్షులుగా సాగరం దేవదాసు, ప్రధాన కార్యదర్శులుగా జనగామ మల్లికార్జున్, కోశాధికారిగా జనగామ ఓంకార్,సహాయ కార్యదర్శిగా ఎలగందుల రమేష్ , గౌరవ సలహాదారుగా జనగామ తిరుమల్, శ్రీనివాస్ నాయీ లను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు అభినందించారు

# హైదరాబాద్

## గ్రామ అభివృద్ధితో పాటు సనాతన ధర్మాన్ని కాపాడుదాం

**బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపు**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 16 (వార్తాప్రభ):**రాజకీయాలకతీతంగా హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో కంకణ బద్దులు అవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల పేట గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన కొయ్యల వినోద రాజా గౌడ్,గ్రామ వార్డ్ మెంబర్లు గురువారం శేరిలింగంపల్లిలోని చింతకింది గోవర్ధన్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టి పోటీలోను రాజా గౌడ్ బృందం భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని అన్నారు.గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అందరు కలసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పరచడంతో పాటు హిందూధర్మాన్ని కాపాడాలని సూచించారు.అనంతరం రాజాగౌడ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించి,మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంటువ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు.

**అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**బిజెపి డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ వినతి**



**కూకట్ పల్లి,డిసెంబర్ 16(వార్తాప్రభ):**కూకట్ పల్లి 121 డివిజన్లో నెలకొన్న తీవ్రమైన దోమల సమస్యపై వినతి పత్రం అందజేయడం జరిగింది. మంగళవారం మూసాపేట్ జోనల్ కార్యాలయంలో 121 డివిజన్ బిజెపి అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు సమస్యలపై వినతి పత్రం తెలియజేయడం జరిగింది.జిహెచ్ఎంసి అధికారులకు 121 డివిజన్ పరిధిలోని ప్రతి బస్తీలో దోమలు విపరీతంగా పెరిగిపోయి, ప్రజలు జ్వరాలు మరియు ఇతర అంటువ్యాధులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ దోమల నివారణకు పాగింగ్ ఇలాంటి, లార్వా, డ్రైనేజ్ శుభ్రత వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి,సీనియర్ బీజేపీ నాయకులు రాజిరెడ్డి,ప్రశాంత్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణిలో 341 దరఖాస్తులు

**దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య**




**హైద్రాబాద్, డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 341 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 98, రెవెన్యూ శాఖకు సంబంధించి 38, ఇందిరమ్మ ఇండ్ల కోసం 157, ప్రవాసి ప్రజావాణికి 02 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 46 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. **ట్రాన్స్ పోర్ట్ యాప్ ను ప్రభుత్వమే నిర్వహించాలి** రాష్ట్ర వ్యాప్తంగా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ పార్టనర్ యాప్ ను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రైవేట్ పోర్టర్ దోపిడీని అరికట్టాలని కోరుతూ భారీ ఎత్తున ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ మంగళవారం సీఎం ప్రజావాణికి తరలి వచ్చారు. ఈ మేరకు సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ రవాణా రంగంలో సరుకులను ప్రస్తుతం ప్రైవేట్ పోర్టర్ యాప్ ద్వారా గమ్యస్థానాలకు చేరవేస్తున్నామని వారు తెలిపారు. డీజిల్ ధరలు పెరిగినా రవాణా చార్జీలు పెంచకుండా శ్రమ దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పోర్టర్ స్థానంలో ప్రభుత్వమే ట్రాన్స్ పోర్ట్ యాప్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ మరికొన్ని డిమాండ్స్ తో వినతి పత్రాన్ని ఇచ్చారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని చిన్నారెడ్డి, దివ్య వారికి హామీనిచ్చారు.

# ఎడిటోరియల్

## మరో చరిత్ర సృష్టించిన ఎలన్ మస్క్

అపరకుబేరుడు ఎలాన్ మస్క్ మరో అరుదైన మైలురాయిని అధిగమించి చరిత్ర సృష్టించారు. ప్రపంచంలోనే 600 బిలియన్ డాలర్ల (సుమారు 50 లక్షల కోట్లు) సంపద కలిగిన ఏకైక వ్యక్తిగా ఆయన అవతరించారు. సంపద అమాంతం పెరగడానికి కారణం మస్క్ కు చెందిన రాకెట్ తయారీ సంస్థ స్పేస్ ఎక్స్ ఐపీఓ విలువ పెరుగుతున్నట్లు వార్తలు రావడంతో ఆయన సంపద అమాంతం పెరిగింది. ఒక్కరోజులోనే మస్క్ సంపద 168 బిలియన్ డాలర్లు పెరిగింది. సోమవారం మధ్యాహ్నం సమయానికి ( అమెరికా కాలమానం ప్రకారం) ఆయన నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టుగా ప్రముఖ బిజినెస్ పత్రిక ఫోర్బ్స్ వెల్లడించింది. మస్క్ సంపద వృద్ధి వేగం అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటింది. 2020 మార్చి నాటికి కేవలం 24.6 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆయన ఆస్తులు, కేవలం ఐదేళ్లలోనే 600 బిలియన్ డాలర్లకు చేరుకోవడం విశేషం. ఇప్పటివరకూ ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మస్క్ తర్వాత, ఒరాకిల్ వ్యవస్థాపకుడు ల్యారీ ఎల్లిసన్ గతంలో ఓసారి 400 బిలియన్ డాలర్ల మార్క్ ను అందుకున్నారు. స్పేస్ ఎక్స్ విలువ.. మస్క్ సంపద కు చోదక శక్తి స్పేస్ ఎక్స్ కంపెనీలో ఎలాన్ మస్క్ కు 42 శాతం వాటా ఉంది. ఈ కంపెనీ వచ్చే ఏడాది ఐపీఓకు వెళ్లడానికి సిద్ధమవుతోంది. తొలుత స్పేస్ ఎక్స్ 400 బిలియన్ డాలర్ల విలువతో ఎక్స్చేంజీ మార్కెట్ లోకి రానున్నట్లు ఈ ఏడాది ఆగస్టులో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ సంస్థ ఏకంగా 800 బిలియన్ డాలర్ల విలువతో ఐపీఓకు వస్తున్నట్లు కంపెనీ ఇన్వెస్టర్లు కొందరు ఫోర్బ్స్ కు వెల్లడించారు. ఈ వార్తలే మస్క్ సంపద పరుగులు తీయడానికి ప్రధాన కారణం. %ూశ్రీంశీ =ము౦% - అత్త కొట్టినందుకు కాదన్నట్టుగా 'కిషన్ రెడ్డి' ఆవేదన! ట్రిలియనీర్ గా మస్క్.. ముంగిట మరో రికార్డ్ టెస్లా, ఎక్స్ ఏఐ హోల్డింగ్ లలోని తన వాటాల ద్వారా మస్క్ త్వరలో ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్ గా అవతరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఏపీ వక్ఫ్‌బోర్డ్ ఏడాది కాలం పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచింది.

**● రాష్ట్రవ్యాప్తంగా 953 నోటీసులు జారీ చేసి, 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టాం ● రూ 650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు చేయించాం. ●గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించాం. ●డిజిటలైజేషన్ వలన అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగాం. ● రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ వద్ద ఉన్న ఏపీ వక్ఫ్‌బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ోబోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9 వ బోర్డ్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ మేరకు ఏపీ వక్ోబోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన డిసెంబర్ 17-2024 నుంచి నేటి వరకు వక్ోపాలనలో పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పరిపాలన తీసుకొచ్చామని ఆయన తెలిపారు. వక్ోఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ోభూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. అలాగే, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్‌భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు చేయించామని తెలిపారు. వక్ోబోర్డు చరిత్రలో తొలిసారిగా ఈ-టెండరింగ్ విధానం అమలు చేసి, హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూర్చామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్-ఎ-హునర్ వంటి నూతన పథకాలు ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్‌ఆస్తుల డిజిటలైజేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్‌భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్‌భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయ్యిందని స్పష్టం చేశారు. వక్ఫ్‌బోర్డు పరిపాలనలో ఇకపై ఎలాంటి అక్రమాలకు తావు లేదని, వక్ోఆస్తుల రక్షణ, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో వక్ోబోర్డును మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు దేవునికి అంకితం చేసిన పవిత్ర ఆస్తులని, వాటి ఆదాయంతోనే పేదల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే పూర్వీకులు ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం వక్ఫ్‌బోర్డు నిర్వహణ మొత్తం 7% ఆదాయంతోనే సాగుతోందని, ఈ మొత్తం జీతాలు, పరిపాలనా ఖర్చులకే సరిపోతుందని తెలిపారు. మిగిలిన 93% ఆదాయాన్ని స్థానిక కమిటీలు, ముత్తావలీలు సమాజ సంక్షేమానికి వినియోగించాల్సిన బాధ్యత తీసుకోవాల్సి ఉందన్నారు. సరైన లీజులు, రీ-అగ్రిమెంట్లు లేకపోవడం వల్ల వక్ఫ్‌ఆస్తులు అన్యాకాంతం కావడానికి ప్రధాన కారణమని, అందుకే వ్యవసాయ భూములు, కమర్షియల్ షాపులు అన్నింటికీ సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని ఆయన వివరించారు. ఐదు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఉన్న వక్ఫ్‌సంస్థలకు తప్పనిసరిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం చేస్తున్నామని తెలిపారు.వక్ఫ్‌ఆస్తులు దేవుని ఆస్తులని, వాటి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ అవసరమని, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

# గతంకంటే ఏ ఏడాది భవానీల సంతృప్తి శాతం పెరిగింది

**విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి**





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భవాని దీక్షలు విజయవంతంగా ముగిసిన సందర్భముగా విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజన చౌదరి మంగళవారం శ్రీ అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. తదుపరి శ్రీ అమ్మవారి ఆశీర్వచనం అనంతరం ఆలయ చైర్మన్ మరియు ఈవో ను భవాని దీక్షలు ముగింపు వివరములు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము భవాని భక్తుని సంతృప్తి స్థాయి పెరిగిందని, ఈ విషయమై జిల్లా అధికారులకు మరియు ఆలయ పాలకమండలి మరియు ఆలయ అధికారులు మరియు సిబ్బందికి సుజనా చౌదరి అభినందనలు తెలియజేశారు.

## ఏపీ సచివాలయ మార్గంలో ప్రమాదకరంగా మారిన లోతైన గుంత

**-మరమ్మతులు చేయించాలని మంత్రి లోకేష్ కు వినతి**



**మంగళగిరి:డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం నుంచి వెలగపూడి ఏపీ సచివాలయం వైపు వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి గుంత ప్రమాదకరంగా మారిందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినాయకుని ఆలయం సమీపంలో ఆర్ అండ్ బీ రోడ్డు మధ్యలో లోతైన గుంత పడటంతో రాత్రి వేళల్లో కనిపించక ప్రమాదాల భారిన పడుతున్నామని వాపోతున్నారు. తరచూ ఇదే మార్గంలో ఏపీ సచివాలయానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు వెళుతుంటారు. రహదారిపై భారీ గుంత గమనించుకుంటే వారు సైతం ప్రమాదం భారిన పడే అవకాశం లేకపోలేదు. కావున రోడ్డుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయించేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ను పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# రాజకీయాలకు అతీతంగా సుపరిపాలన..

**ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి..**







**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలు తీసుకోవటమే కాకుండా వారి సమస్య ల పరిష్కారం ధ్యేయంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి .ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ రకాల అర్జీలతో తమ సమస్యలను నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పించన్ల సమస్యలు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్ తదితర సమస్యలతో పాటు కొన్ని భూవివాదాలు సైతం అర్జీలు ఇచ్చారు. దాదాపు 200 పై చిలుకు వినతులు ఎమ్మెల్యే కు సమర్పించారు. కొన్ని సమస్యలు సంబందిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా దర్బార్ ఏర్పాటు చేయక ముందు నుంచి పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సుజనా మిత్ర వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. సుజనా మిత్ర కోఆర్డినేటర్లు నిత్యం ప్రతి డివిజన్ లో తిరుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు..మా నియోజకవర్గం లో గత 15 నెలల నుంచి ఎక్కడా లేని విధంగా ప్రజల వద్ద నుంచి సుజనా మిత్ర లు సమస్యలు స్వీకరిస్తూ, పరిష్కారం కోసం కృషి చేసి అందరితో భేష్ అనిపించుకుంటున్నారని తెలిపారు..రాజకీయాలకు అతీతంగా సుపరిపాలన ధ్యేయంగా పని చేస్తానని సుజనా చౌదరి పేర్కొన్నారు..నియోజకవర్గంలో ఎవరైనా సమస్యలతో మా కార్యాలయం కి వస్తె వారి సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కారం చేస్తున్నామని వివరించారు. .సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు.. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు నేట్టేం రఘురామ్, బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, బొమ్మసాని సుబ్బారావు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు , సుజనా మిత్ర లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## నగర పరిధిలో ప్రతి వార్డులో 64 ఈ -వేస్ట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఈ -వేస్ట్ సేకరణ కేంద్రాలను ప్రతి వార్డులో ఏర్పాటు చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో శాఖాధిపతిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో ప్రస్తుతం ఉన్న ఈ- వేస్ట్ కేంద్రాల స్థితిగతులను సమీక్షించారు, ఈ -వేస్ట్ సేకరణ కేంద్రాలు ప్రతి వార్డులో ఏర్పాటు చేయాలని, ప్రజలకు వాటిపై విస్తృతమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ- వేస్ట్ కేంద్రాలకు వచ్చి తమ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించేలా అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర?, డాక్టర్ బాబు శ్రీనివాసన్, డాక్టర్ గోపాల నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

**ఉద్యోగ వర్గాలకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు పరిష్కరించాలన్న ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరాలి.**

**ఏ.పి. ఎన్.జి. వో. రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్**



**విజయవాడ పశ్చిమ,** డిసెంబర్ 16 **:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పానికి కనకదుర్గమ్మ ఆశీస్సులు మెండుగా అందజేయాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఏపీ ఎన్ జి వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ తెలిపారు .మంగళ వారం కనకదుర్గ అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఏ పి ఎన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం చేయించి అమ్మవారి శేషవస్త్రం ప్రసాదాలు చిత్ర పటం అందజేశారు. అనంతరం విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు సేవ చేసే భాగ్యం కలిగిందని ప్రభుత్వం నుండి ఉద్యోగులకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు ప్రభుత్వానికి ఆశీసులు అందజేయాలని కోరుతున్నానని అమ్మవారి దయతో రాష్ట్రం అన్ని రంగాల లో అభివృద్ధి సాధించి అగ్రగామిగా నిలవాలని కోరుకున్నట్లు తెలిపారు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన విద్యాసాగర్ వెంట జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్ సబ్ రిజిస్ట్రార్ జే.బాలాజీ ఉన్నారు.

## దొంగలను, కబ్జాకోరులను వెంట పెట్టుకొని - "దొంగే దొంగ" అన్న నానుడిని నిజం చేస్తున్న జగన్ పరామర్శ డ్రామా !

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్**




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జోజినగర్‌లోని 42 ఫ్లాట్ల పేరుతో చేసిన పరామర్శ యాత్ర ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమే తప్ప, బాధితుల పట్ల నిజమైన ఆవేదన కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ తీవ్రంగా మండిపడ్డారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్‌లోని 42 ఫ్లాట్ల వద్దకు వచ్చిన జగన్మోహన్ రెడ్డిలో అధికారంలో ఉన్నప్పటి అహంకారంలో ఏ మాత్రం మార్పు లేదని బేగ్ అన్నారు. ప్రజలు స్పష్టంగా తిరస్కరించినప్పటికీ, ఇప్పటికీ అబద్ధాలు, అపనిందలు, విషప్రచారంతోనే రాజకీయాలు చేయాలనే ధోరణి మారలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంటే, ఆ విజయాలను జీర్ణించుకోలేక జగన్ ఈర్ష్యతో విషం చిమ్ముతున్నాడని బేగ్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రివర్యులు నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో దేశ విదేశాల్లో పర్యటిస్తూ పెట్టుబడులు తీసుకొస్తుంటే, ఏం చేయాలో తెలియక జగన్ పిచ్చిపట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని ఘాటుగా విమర్శించారు.విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పై చేసిన వ్యాఖ్యలు జగన్ యొక్క రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని బేగ్ అన్నారు. దొంగలు, కబ్జాకోరులు, దోపిడీదారులను వెనకేసుకొని నిజాయితీగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధులపై బురదజల్లడం సిగ్గుచేటు చర్య అన్నారు.విజయవాడ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అనేక కీలక ప్రాజెక్టులను తీసుకొచ్చి, కుటీర పరిశ్రమల ద్వారా పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న చిన్ని పై నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే రోజులు పోయాయని బేగ్ స్పష్టం చేశారు.నేడు జగన్ వచ్చి మొసలి కన్నీరు కార్చినా, డ్రామా పరామర్శలు చేసినా, ప్రజలు మోసపోయే పరిస్థితి లేదని, జగన్ రాజకీయ స్క్రిప్ట్ పూర్తిగా ఫెయిల్ అయిందన్నారు. 42 ఫ్లాట్ల అంశం ప్రస్తుతం న్యాయస్థాన పరిధిలో ఉన్నదని, కోర్టులో ఉన్న అంశంపై రాజకీయం చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ న్యాయ సహాయం అందిస్తామని ఎంపీ చిన్ని , స్థానిక శాసనసభ్యులు సుజనా చౌదరి ఇప్పటికే స్పష్టంగా ప్రకటించారని గుర్తుచేశారు. కబ్జాకోరులను, దొంగలను, దోపిడీదారులను పక్కన పెట్టుకొని పేద ప్రజల అభ్యున్నతికే కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని జగన్మోహన్ రెడ్డిని బేగ్ డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా గుత్తుల సాయి..



**అమలాపురం** డిసెంబర్ 16 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**ముమ్మిడివరం.. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా గుత్తుల సాయి పేరును అధిష్టానం ఖరారుచేసింది. ముమ్మిడివరం మండలం గాడిలంక గ్రామానికి చెందిన ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉంది. గాడిలంక సర్పంచ్ గాను, 2000లో ముమ్మిడివరం ఎంపీపీగా, 2005 లో పి గన్నవరం జడ్పిటిసిగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఆసమయంలో జెడ్పీ చైర్మన్ పదవి అందినట్లే అంది చేజారింది. 2009లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగ పడడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 33 వేలకు పైగా ఓట్లు సాధించారు. 2014 లో వైసిపి తరుపున పోటీ చేసి అపజయం పాలయ్యారు. అనంతరం టిడిపిలో క్రియాశీలక సభ్యుడిగా కొనసాగుతున్నారు. అన్ని సామాజిక వర్గాలతో సత్సంబంధాలు కలిగిన సాయికి జిల్లా అధ్యక్షుడు పదవి వరించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గుత్తులను అధ్యక్షుడుగా నియమించడంలో కోనసీమ జిల్లాలోని ఎమ్మెల్యేలు,ఎంపీ, మంత్రి పూర్తి మద్దతు ప్రకటించడంతో ఆయన నియామకం సులభమైంది.

# గమనార్హం!




తెచ్చిపెట్టు నష్టము
తొలగించును అజ్ఞానం
చేస్తే అక్షరదానము
వికసిస్తే విజ్ఞానము
సాఫల్యము జీవితము
ఉంటేనే సహనమే
అదుతేలే సాధ్యము
కొన్నిసార్లు మౌనమే
చెప్పును సమాధానము
మర్యాద పెద్దలతో
ప్రేమతో పిల్లలతో
ఉంటే హుందాతనము
లేకుంటే దారుణము
మేధావుల యోచనలు
ముత్యాల్లా శ్రేష్ఠము
మూర్ఖుల వాదనలు

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## ఉపాధ్యాయుల ఆటల పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట డిసెంబర్ 16 (వార్తప్రభ)**రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో మంగళవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా వివిధ మండలాల ఎంఈఓలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి ఆటల పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న ఎన్జీజీవోస్ నగర-శాఖ ఎన్నికలు

### ఎన్నికల అధికారి వి.వి.ప్రసాద్



**విజయవాడ,** డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ విజయవాడ నగర శాఖకు ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఏపీ ఎన్జీజీవోస్ జిల్లా సహాధ్యక్షుడు వి.వి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ విజయవాడ నగర శాఖ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఈనెల 16 న ఎన్జీవోస్ హోమ్ నందు పబ్లిష్ చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు నామినేషన్లు డిసెంబర్ 22న స్వీకరించడం, జరుగుతుందన్నారు. నగర శాఖకు సంబంధించి అధ్యక్షుడు 1, సహాధ్యక్షులు 1,, కార్యదర్శి,1, కోశాధికారి 1, కార్యనిర్వాహక కార్యదర్శి-1ఉపాధ్యక్షులు-4, మహిళా ఉపాధ్యక్షురాలు -1, సంయుక్త కార్యదర్శి- 5 మహిళ సంయుక్త కార్యదర్శి 1, డి ఈ సి మెంబర్లు 5 కలిపి మొత్తం 21 పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ లో ఆయన పేర్కొన్నారు. ఈ నెల 22న నామినేషన్లు స్వీకరిస్తామని, అదేరోజు నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా ప్రచురణ నిర్వహిస్తామన్నారు. ఒక్కొక్క పోస్ట్ కు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయితే అదే రోజున ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రకటిస్తామని.. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేస్తే 28న ఎన్నికలు నిర్వహించి అదేరోజు కౌంటింగ్ అనంతరం ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల అధికారి వి.వి.ప్రసాద్ తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణను పర్యవేక్షకుడిగా జిల్లా కోశాధికారి బి.సతీష్ కుమార్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు జారీచేసినట్లు ఎన్నికల అధికారి ప్రసాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముస్లిం యువతి పెళ్లికి ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో షేక్ అహ్మద్ హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. హోటల్ నడుపుకుంటూ కుటుంబ పోషణ చేసే ఇంటి పెద్ద హుస్సేన్ మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది ఉన్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్ళారు.ఆయన స్పందించి ఆమె పెళ్ళికి పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.అదేవిధంగా ఎం ఏ జవహర్ చారిటబుల్ ట్రస్ట్ వారు పది వేల రూపాయలు ఆర్థిక చేశారు.పాతికవేల రూపాయలను మంగళవారం నాడు కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు చేతుల మీదుగా యువతీకి అందజేసారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు,ఎం ఏ జవహర్ చారిటబుల్ ట్రస్ట్ కు యువతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,కరిమికొండ బాలాజీ, కౌన్సిలర్ వాసు,ఎం ఏ హైదర్,కో ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, గూడపాటి హరికృష్ణ,మేడా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ఏఎంసీ తొలి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట డిసెంబర్ 16 (వార్త ప్రభ** )పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నూతన పాలకవర్గం తొలి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై, నూతన పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు మేలు చేసే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా చిల్లకల్లు సంతలోని మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని, మార్కెట్ యార్డ్ ఆదాయం పెరిగేలా కార్యాచరణ రూపొందించాలని తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ , వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్ , కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపీచంద్, మన్నె శ్రీనివాసరావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కొర్రకూటి వెంకాయమ్మ, ఏసుపోగు వెంకటేశ్వర్లు, సయ్యద్ జాన్ బాషా, వెల్లంకొండ లక్ష్మి, ఇస్లావతు శ్రీను నాయక్, తుడుము శైలజ, నందమూరి మాధవి, బొల్ల నాగమణి, గింజుపల్లి రోశయ్య, కోరంపల్లి ఓంకార లక్ష్మి, గుత్తికొండ శ్రీనివాసరావు, దేవరశెట్టి నాగప్రసాద్, గుంజ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సెంటెన్స్ విద్యార్థుల ప్రతిభ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో గుంటుపల్లి సెంటెన్స్ విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు. గూగోల్ ప్లెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన మూడు దశల పోటీలలో విద్యార్థులు కేవలం 6 నిమిషాలలో 70 లెక్కలు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బైజయంతి విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ పోటీలను గూగోల్ ప్లెక్స్ ప్రతినిధి మోనిక పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. సెంటెన్స్ పాఠశాలలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ బోధన టీచర్ షేక్ మహబూబ్ బి మాట్లాడుతూ నేటి స్పీడ్ యుగంలో తక్కువ సమయంలో ఎక్కువ లెక్కలు చేయడం అబాకస్, వేదిక్ మ్యాథ్స్ ప్రత్యేకతని తెలిపారు. దీని ద్వారా విద్యార్థుల మెదడు మరింత చురుకుగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ బోధన సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రణాళికలు

### ఎమ్మెల్యే వసంత ఆదేశాలతో వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో వార్డులలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలిపారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. అందులో భాగంగా మంగళవారం 6వ వార్డు లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు చైర్మన్. ఈ సందర్భంగా స్థానికులు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను చైర్మన్ కు వివరించారు. తాగునీరు డ్రైనేజీలు, సిసి రోడ్లు సమస్యలు వివరించారు.కొండపల్లి మార్కెట్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడం తో ఇబ్బంది కరంగా ఉందని, కొన్ని చోట్ల కల్వర్టు నిర్మించాలని చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా సమస్యలను సాధ్యమైనంత త్వరగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సారథ్యంలో, స్థానికుల నాయకుల సమన్వయంతో పరిష్కరిస్తామని చైర్మన్ చిట్టిబాబు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,కమీషనర్ వెంకట రత్నం,కరిమికొండ బాలాజీ, కౌన్సిలర్ వాసు,గూడపాటి హరికృష్ణ,



పల్లపోతు బ్రహ్మాజీ, కో-ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, మేడా శ్రీనివాస్, రాగాల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అన్నీ విధాల అభివృద్ధి సాధ్యం

### ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్



**అనుమసముద్రంపేట డిసెంబర్ 16 (వార్తాప్రభ)** ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో బాగా చదువుకోవాలని విద్యతోనే అన్ని విధాల అభివృద్ధి చెందుతారని ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని హసనాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అలాగే ఎంఈఓ లు జ్యోతి డి సాయి ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓ ఎన్ఆర్ఐ పాఠశాల ఉపాధ్యాయ బృందం పూర్ణలత హబీబా రాజగోపాలాచారి ఫయాజ్ అలీ కలిసి విద్యార్థులందరికీ విద్యా సామాగ్రి ఒక స్టీల్ వాటర్ బాటిల్ స్టీల్ గ్లాసు వగైరాలు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర పాఠశాల మరియు సంక్షేమ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా విద్యార్థులందరికీ విద్యాసామాగ్రి అందజేయడం జరిగినది. అనంతరం రాష్ట్ర డైరెక్టర్అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని తాను ఇదే పాఠశాలలో కష్టపడి బెత్తము దెబ్బలు తిని పైకి వచ్చానని కానీ ఇప్పుడు బెత్తము దెబ్బలు లేవని విద్యార్థులు భయంగా శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని వివరించారు.ప్రతి విద్యార్థి బాగా చదివి చదివిన పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జీఎఫ్ఎల్ఎన్ 100 శాతం సాధించాలని జీఎఫ్ ఎల్ఎన్ 100 శాతం సాధించిన పాఠశాల మొట్టమొదటి పాఠశాలగా హసనాపురం ఉండాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ అబ్బూరి రమేష్ నాయుడును శాలువా కప్పి బొకే అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మచిలీపట్నం హౌసింగ్ బోర్డు కాలనీ లో అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని

# ఆవిష్కరించిన విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

**మచిలీపట్నం** డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నంలో అటల్ మోడీ సుపరిపాలన యాత్ర సభను మంగళవారం న్యూ హౌసింగ్ బోర్డ్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ 70 యేళ్ల రాజకీయ జీవితంలో ఒక్క మచ్చ లేని నిష్కలంక చరితుడు వాజ్ పాయ్ అని అన్నారు. వాజ్ పాయ్ విగ్రహావిష్కరణ సభకు లోకేష్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లోకి రావడానికి, సామాజిక సేవ చేయడానికి స్ఫూర్తి ఎవరంటే.. వాజ్ పాయ్ అని నారా లోకేష్ చెప్పారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి వాజ్ పాయ్ అని బలరాం పూర్ నుంచి ఎంపీగా పార్లమెంట్ లో అడుగు పెట్టిన సమయంలో ఆయన చేసిన ప్రసంగానికి నెహ్రూ ఆశ్చర్యపోయారు అని అన్నారు.అటల్ బిహారీ వాజ్పేయి స్ఫూర్తితో మోడీ దేశాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు అని జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, పనికి ఆహార పథకం, సర్వశిక్ష అభియాన్, గ్యాస్ కనెక్షన్, టెలి కం కనెక్షన్ లకు వాజ్ పాయ్ ఆద్యుడు అని ఆయన పాలను కొనియాడారు. వాజ్ పాయ్ గొప్ప రాజనీతజ్ఞుడు... ఆయన సమాజం కోసం చేసిన పనులు అందరికీ తెలియాలి. 1998 పోక్రాన్ అను బాంబు పరీక్ష దేశాన్ని అగ్రరాజ్యాల నిలిపింది అన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని వాజ్ పాయ్ నిలబెట్టుకున్నారు అన్నారు. పాకిస్తాన్తో కార్గిల్ యుద్ధం విజయం సాధించి భద్రత బలగాలకు అండగా నిలిచిన ప్రధాని వాజ్పేయి అన్నారు.అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో కూటమి పార్టీల నేతలంతా పాల్గొన్నామని, రాష్ట్రంలో సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో మోడీ సహకారంతో చంద్రబాబు పాలన సాగిస్తున్నారు అని అన్నారు. మోడీ 11 యేళ్ల



పరిపాలనలో ఆయన చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తున్నాం అని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం నమ్మకం పెంచుకున్నారని, అటల్ మోదీ ముగింపు సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పాల్గొంటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు వి వి ఎన్ మాధవ్,మంత్రి కొల్లు రవీంద్ర, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్,గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమారరాజా, మట్టా ప్రసాద్, కొనకళ్ళ బుల్లయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు తాతినేని, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు సానా సతీష్ బాబు- డాక్టర్ చప్పిడి

**కాకినాడ రూరల్ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల మెచ్చిన నాయకుడుమన సాన సతీష్ బాబు అని ఎప్పుడూ ప్రజల అందరికీ అందుబాటులో ఉంటూ సమస్య వస్తే నేనున్నాను అంటూ రాజ్యసభ ఎంపీగా సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన అభినందనీయులు అని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప మండలం నడకుదురు గ్రామంలో ఉన్న జనావళి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుక జరిపారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది సానా సతీష్ బాబు మరిన్ని ఉన్నత పదవులు చేయాలని జిల్లా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సుమారు రూ.16 కోట్ల విలువైన పనులు చేయించడం జరిగిందని నిన్ననే గాంధీనగర్ పార్కులో గ్రంథాలయం టాపు వేయటం నిమిత్తము లక్ష రూపాయలు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఇవ్వడం జరిగిందని కాకినాడకు సుమారు పదహారు ఎకరాల విస్తీర్ణంలో క్రికెట్ స్టేడియం తీసుకురావడానికి కూడా కృషి చేస్తున్నారని ఇలా అనేక రంగాలు మన ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ మిషన్ తెప్పించడం జరిగింది అలాగే విద్య వైద్య ఉద్యోగ అనేక



రంగాలలో ప్రజలందరికీ సహకరిస్తూ ముందుకు సాగుతున్న సానా సతీష్ బాబును కూటమి కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అని వివరించారు. కార్యక్రమంలో కరప మండల తెదేపా అధ్యక్షులు దేవు వెంకన్న మహిళా అధ్యక్షులు కోన వెంకటలక్ష్మి, యువ నాయకులు కొప్పిశెట్టి సాయి సూర్య, రాజీవ్, అనూష భవాని,తదితరులు పాల్గొన్నారు.

## వరిలో జింకు లోపంకు చిలెట్ స్ప్రే చేయాలి



**చేజర్ల డిసెంబర్ 16 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామం మరియు తూర్పుపల్లి గ్రామ రైతు సేవా కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల వ్యవసాయ అధికారి పి.హేమ బిందు మాట్లాడుతూ రైతులందరూ వరి నారుమడిలో జింకు లోపం ఉన్నట్లయితే చిలెట్ జింకు 12% స్ప్రేయార్ చేసుకోవాలని ఆమె తెలిపారు.అదేవిధంగా వరిపంట వేసిన ప్రతి ఒక్క రైతులకు ఎకరాకి మూడు యూరియా బస్తాలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత విఏఎ విజయ మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రహారీ నిర్మాణం ప్రారంభం

### మంత్రి ఆనం కు కృతజ్ఞతలు... టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు సోమవరపు హాజరత్తయ్య




**చేజర్ల డిసెంబర్ 16 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు తాళ్లూరి గిరి నాయుడు సూచన మేరకు చేజర్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల శ్రీ ఆంజనేయ స్వామి గుడి ప్రహరీ గోడ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని ఈ గుడి నిర్మాణానికి దేవాదాయ శాఖ నుండి 5,00,000 రూ మంజూరు చేయడం జరిగిందని టిడిపి పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు సోమవరపు హాజరత్తయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో చేజర్ల కాలనీ వాసులు ఆత్మకూరు సుబ్బరాయుడు నిప్పట్లపల్లి అంకయ్య ఆత్మకూరు రవికుమార్ కలువాయి పెంచలయ్య ఆత్మకూరు పుల్లయ్య లు పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు

## నేడు ఇబ్రహీంపట్నంలో ప్రజా దర్బార్

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):** నేడు ఇబ్రహీంపట్నంలో ప్రజా దర్బారు జరుగునుంది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించినన్నారు. ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం వరకు ప్రజా దర్బార్ జరిగింది. ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా ఇబ్రహీంపట్నం ఎంపీడీవో శకుంతల కోరారు.

## సంగం సిఐ గా శ్రీనివాసులు రెడ్డి బాధ్యతలు



**సంగం డిసెంబర్ 16 (వార్తాప్రభ)** సంగం సర్కిల్ కార్యాలయం నూతన సిఐ గా వి.శ్రీనివాసులు రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు.కార్యాలయపు సిబ్బంది నూతన సిఐకి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా అర్ధరాత్రిళ్ళు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రిస్తామని పేర్కొన్నారు.జాతీయ రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## నాగార్జున హైస్కూల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రం

**జగ్గయ్యపేట డిసెంబర్ 16 (వార్తప్రభ)**పట్టణంలో పలు పాఠశాలలో ఆధార్ అప్డేషన్ కోసం ప్రత్యేకంగా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు అన్న బేధం లేకుండా ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నచోట ఆధార్ అప్డేట్రేషన్ కోసం అక్కడే ప్రత్యేక సెంట్రల్ ఏర్పాటు చేసి పిల్లల ఆదాలను అప్డేట్ చేస్తున్నారు. నాగార్జున హైస్కూల్లో మంగళ వారం ఆధార్ అప్డేషన్ సెంటర్ ప్రారంభమైంది. సచివాలయ ఆధ్వ ర్యంలో సెంటర్ నిర్వహిస్తున్నారు. నాగార్జున హై స్కూల్ ప్రిన్సిపాల్ చావా కృష్ణయ్య ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు



# జాతీయ శక్తీ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ప్రదర్శన



**మైలవరం డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):**జాతీయ శక్తీ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.ఈ.ఈ విభగానికి చెందిన గ్రీన్ ఎనర్జీ క్లబ్ మరియు ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు శక్తీ పర్యావరణం,ప్రకృతి పరిరక్షణ పై అవగాహన పెంపొందించేందుకు మంగళవారం పోస్టర్ ప్రదర్శన పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ.ఈ., వివిధ విభాగాల విద్యార్థిని విద్యార్థ్యులు శక్తీ పరిరక్షణ, పునరుత్పాదక శక్తీ వనరులు , ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ గ్రిడ్, గ్రీన్ బిల్డింగ్స్ , నీటి సంరక్షణ, కాలుష్యాల నివారణ లపై యువత పాత్ర వంటి అంశాల పై స్వయంగా చేతితో గీసినా లేదా మిశ్రమ మాధ్యమాలతో రూపొందించిన పోస్టర్లతో ప్రాముఖ్యతను ప్రదర్శించారు.పోటీలో అంశానికి సంబంధించిన ప్రాముఖ్యత, సృజనాత్మకత, సాంకేతికత మరియు ప్రదర్శనా శైలి ఆధారంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన మొదటి ముగ్గురికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె అప్పారావు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల లో శక్తీ పరిరక్షణ పై అవగాహన పెరిగి పర్యావరణానికి అనుకూలమైన ఆలోచనలు పెంపొందుతాయని ఈ.ఈ.ఈ విభాగాధిపతి డా.పి.శోభారాణి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యాపక కో ఆర్డినేటర్ కె.నాగలింగా చారి, స్టూడెంట్ కో ఆర్డినేటర్ కె.సాయి దుర్గా ప్రసాద్, తృతీయ సంవత్సరం వారు వ్యవహరించారు.

# జియోడెటిక్ అసెట్ రిజిస్టర్, రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ ల ఆవిష్కరణ

**కలెక్టరేట్లో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కచ్చితమైన పటాల (మ్యాపుల) తయారీకి, సర్వేకు జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ ఎంతగానో దోహదపడుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జియోడెటిక్ అసెట్ రిజిస్టర్, రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ లను సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడాతో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ లో గ్రేట్ ట్రిగ్నోమెట్రికల్ సర్వే స్టేషన్స్ (జి టి ఎస్), గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ (జి సి పి), స్టాండర్డ్ బెంచ్ మార్క్స్ (ఎస్ బి ఎం), గ్రావిటీ రిఫరెన్స్ స్టేషన్స్, మ్యాగ్నెటిక్ రిపీట్ స్టేషన్స్, టైడల్ అబ్జర్వేటరీస్ వంటి ఆరు అసెట్స్ ఉన్నాయని చెప్పారు. వీటి ద్వారా సర్వే, మ్యాపుల రూపకల్పన మెరుగ్గా చేయవచ్చని చెప్పారు.స్టాండర్డ్ బెంచ్ మార్కుల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో (పొజిషన్) స్థానాన్ని చెప్పవచ్చని అన్నారు. సర్వేకు, మ్యాపుల రూపకల్పనకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శాస్త్ర పరిశోధనకు ఈ బెంచ్ మార్కులు దోహదం చేస్తాయని, విపత్తు నిర్వహణలో వీటి పాత్ర కీలకమని అన్నారు.రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ లో రాష్ట్రంలోని జియోడెటిక్ అసెట్ ల సమాచారం ఉందన్నారు. సర్వే, మ్యాపుల రూపకల్పన విషయంలో సర్వే ఆఫ్ ఇండియాకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడా మాట్లాడుతూ.... రాష్ట్రంలో స్వామిత్వ, నక్ష, అమృత్, ఏపీ రీ సర్వే వంటి కీలకమైన ప్రాజెక్టులలో సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మొదటిసారిగా తెలుగులో రూపొందించిన రాష్ట్ర పటాన్ని (మ్యాప్ ను)ఈ సందర్భంగా కలెక్టర్ కు అందజేశారు.

# విద్యుత్ అదాలత్‌తో వినియోగదారులకు మేలు...



**గుడ్లవల్లేరు:డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యుత్ వినియోగదారుల అదాలత్‌తో వినియోగదారులకు తమ సమస్యల పరిష్కారం చేసుకునేందుకు మేలు చేకూరుతుందని సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఫార్మర్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి అన్నారు. మంగళవారం విక్టర్ ఇమ్మానుయేల్ అధ్యక్షతన కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం(సి.జి.ఆర్.ఎఫ్) విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ జరిగిన ఈ కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 7ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంతో పాటు అవగాహన సదస్సును నిర్వహించటంతో మరింత మేలు చేకూరిందని విక్టర్ ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. సదస్సులో ఈఈ శ్రీనివాసరరావు మాట్లాడుతూ డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాత పూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్‌తో అర్జీ ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు హెచ్చుతగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర అన్ని సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని సూచించారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాస రావు కోరారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సభ్యుడు డి.కష్ణనాయక్, ఆర్థిక సభ్యుడు కె.కష్ణ, కష్ణాజిల్లా పర్యవేక్షణ అధికారి వి.వి.చిరంజీవి, స్వతంత్ర సభ్యురాలు ఎ.సునీత, గుడివాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాసరరావు, గుడివాడ రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కిరణ్‌బాబు, గుడివాడ డివిజన్ డిప్యూటీ ఈఈలు, ఏఈలు, ఏపీవోలు, స్టాఫ్, వినియోగదారులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ.

**50 కుర్చీలు హాస్పటల్ కు బహుకరించిన ఎంపీపీ**





**ముదినేపల్లి డిసెంబర్ 16 (వార్తా ప్రభ)** కుల మత భేదాలు లేకుండా అందరూ కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు. హెచ్ డి ఎస్ కమిటీ చైర్మన్ శ్రీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు.ఈ సాయంత్రం ముదినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ అనేది సంతోషకరమైన పండుగ అని, జీవితం యొక్క పరిపూర్ణత యేసు నందే గుప్తమై ఉందని పేర్కొన్నారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తదుపరి జరిగిన ప్రార్థన కార్యక్రమంలో ప్రభువు యేసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలని, బైబిల్ చదివి జ్ఞానం పొందడం ద్వారా ఆయన మార్గాన్ని అనుసరించవచ్చని సూచించారు. కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తన సొంత ఖర్చులతో 50 కుర్చీలను సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా హాస్పిటల్‌కు ఉచితంగా బహూకరించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శాంతి శ్రీ , స్వాతి , ఇతర వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైద్యంతో ఆరోగ్య జీవనం







**విజయవాడ పశ్చిమ, డిసెంబరు 16:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, అసమతుల ఆహారం, శారీరక అలసత్వం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ప్రకృతివైద్యం ద్వారా వీటికి ఉత్తమ చికిత్స చేయవచ్చని ప్రముఖ ప్రకృతివైద్య నిపుణులు డాక్టర్ కె.వై.రామచంద్రరావు అన్నారు. వన్ ఎర్త్ వన్ లైఫ్ సంస్థ సహకారంతో కె.బి.ఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం నిర్వహణలో మంగళవారం ప్రకృతివైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామచంద్రరావు మాట్లాడుతూ మందులపై ఆధారపడకుండా, శరీరానికి స్వయంగా స్వస్థత పొందే శక్తిని మేల్కొలిపే చికిత్సా విధానం ప్రకృతి వైద్యం అందిస్తుందన్నారు. శుద్ధమైన ఆహారం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన గాలి, నియమిత వ్యాయామం, యోగా%-%ధ్యానం, తగిన విశ్రాంతి వంటి సహజ అంశాల ద్వారా శరీరం%-%మనస్సు మధ్య సమతుల్యతను సాధించడం సాధ్యమవుతుందన్నారు. వేగవంతమైన ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య అలవాట్ల నుంచి విద్యార్థులు బయటపడేందుకు ప్రకృతి వైద్య విధానంలో అనేక అంశాలను ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ఆరోగ్యమే నిజమైన సంపద అనే అవగాహనను పెంపొందిస్తూ, జీవితాంతం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా విద్యార్థులను ప్రేరేపించేలా రామచంద్రరావు ప్రసంగించారు. వన్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇ.లీలాకుమారి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ మన చేతుల్లోనే ఉందని, జంక్ ఫుడ్స్ వంటి ఆకర్షణీయమైన ఆహారాలు ఆరోగ్యాన్ని పాడుచేస్తాయని వివరించారు. పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రకృతివైద్యం చాలా సులువైందని, అతి తక్కువ ఖర్చుతో చక్కటి ఆరోగ్యాన్ని జీవితకాలం పొందవచ్చన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎం.శాంతిబాబు, డి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

# లోతైన దృఢ సంకల్పంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు -ముప్పిడి నాగేశ్వరరెడ్డి

***మైలవరం జెడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మోటివేషన్ తరగతులు***



**మైలవరం:డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లోతైన దృఢ సంకల్పంతో చదివితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థినులకు ప్రత్యేక మోటివేషన్ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి విద్యార్థినుల తో ఆత్మీయంగా మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షలంటే విద్యార్థినులు భయపడాల్సిన అవసరం లేదని, కష్టపడి చదివితే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన కొంతమందిని ఉదహరిస్తూ వారి గురించి ప్రస్తావించారు.విద్యే జీవితాన్ని మార్చే శక్తి అని విద్యార్థినులకు సూచించారు.మైలవరం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ బాబు, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాబురావు, వెంకటరావు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికలు భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఇటువంటి ప్రేరణాత్మక కార్యక్రమా లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థినుల భవిష్యత్తే లక్ష్యంగా నిర్వహించిన మోటివేషన్ తరగతులు చదువుపై ఆసక్తిని పెంచడంతో పాటు, విజయానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు కొనియాడారు.అనంతరం యుటిఎఫ్ రూపొందించిన టెన్త్ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

# చైల్డ్ కేర్ లీవ్ పరిమితుల ఎత్తివేత ఉత్తర్వులపై ఏపీ ఎన్జీజీవో నేతల హర్షం

**ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన విద్యాసాగర్**





**విజయవాడ, డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళా ప్రభుత్వ ఉద్యోగులు చైల్డ్ కేర్ లీవ్ (సీసీఎల్) వినియోగంపై పిల్లల వయో పరిమితిని పూర్తిగా తొలగించడంతో పాటు ఇకపై మహిళా ఉద్యోగులు, ఒంటరి పురుష ఉద్యోగులు మొత్తం 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్ ను తమ ఉద్యోగ విరమణ వరకు ఎప్పుడైనా వినియోగించుకొనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నం.70 జారీచేయడంపై ఏపీ ఎన్జీజీవో నేతలు ఎ.విద్యాసాగర్ డి వి రమణలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, మంత్రులకు సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డీవీ రమణలు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ దశల వారీగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నారని.. ఇందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తాజా ఉత్తర్వులపై మహిళా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల అవసరాలు, వైద్య పరీక్షలు, అనారోగ్యం లేదా ఇతర కారణాల కోసం సర్వీసు ముగిసే వరకు ఈ లీవ్ తీసుకోవచ్చన్న ప్రభుత్వ ఉత్తర్వులపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు. ఉత్తర్వులు వెలువడిన అనంతరం మహిళా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు ఇందుకు కృషిచేసిన ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డీవీ రమణలను మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. చైల్డ్ కేర్ లీవ్ విషయంలో తమ విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల ఉత్తర్వులు వచ్చేలా కృషిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఎన్జీజీవో, ఏపీ ఐకాస నేతలను కలిసిన వారిలో ఎం.రాజ్యలక్ష్మి, బి.జానకి, కె.సరస్వతి, వై.శివలీల, సురేఖ, విజయశ్రీ ఉన్నారు.

## పెన్షనార్స్ నిర్ణీత గడుపులోపు వార్షిక పత్రాలు అందించాలి

**"ఖజానా అధికారి గోపికృష్ణ**

**కృత్తివెన్ను డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెన్షనర్స్ నిర్ణీత గడువులో వార్షిక పెన్షనర్స్ వార్షిక ధ్రువీకరణ పత్రాలు నిర్ణీత గడువులోపు మాత్రమే సమర్పించాలని మంగళవారం ఉప ఖజానా అధికారి కె. గోపీ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు పెన్షనర్స్ వార్షిక ధ్రువీకరణ పత్రాలు అన్యుల్ లైఫ్ సర్టిఫికెట్సలను జనవరి 1వ తేదీ, 2026 నుండి ఫిబ్రవరి 28 వ తేదీ, 2026 లోపు మాత్రమే సమర్పించాలని ఉప ఖజానా అధికారి కె. గోపీకృష్ణ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఎన్నికల నేపథ్యంలో కఠిన ఆంక్షలు సెక్షన్ 163 అమలు

**ఆదిలాబాద్ డిసెంబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి**గ్రామ పంచాయతీలకు నిర్వహించనున్న రెండవ సాధారణ ఎన్నికలు%--%2025ను శాంతియుతంగా,స్వేఛగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది.ఎన్నికల సందరరేగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ ద ృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత%--%2023లోని సెక్షన్ 163 ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు.

# షటిల్ టోర్నమెంట్ పోస్టర్ విడుదల



**రెడ్డిగూడెం డిసెంబర్ 16(వార్తాప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం మండల స్థాయిలో "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" ఆధ్వర్యంలో ఈ నెల 27,28,29 తేదీల్లో జరిగే షటిల్ టోర్నమెంట్ పోస్టర్ ను స్థానిక ఎస్ ఐ ఎస్ శ్రీను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, అచ్చియ్య, కన్వీనర్ లు బండపల్లి ప్రేమ్ కుమార్, అభిషేక్, అభిలాష్, పవన్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం

**చల్లపల్లి: అవనిగడ్డ: డిసెంబర్ 16(వార్తాప్రభ ప్రతినిధి)**ధనుసంక్రమణాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ గరుడ ఆంజనేయ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.మంగళవారం తెల్లవారుజామున వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం విశ్వక్సేన పూజ అనంతరం కళశ స్థాపనతో ఉత్సవాలను ప్రారంభి ంచారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీఠంపై గోదాదేవి నుండి ప్రతిష్ఠించి స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష అర్చన,మంగళశాసనములు ,దివ్య ప్రబంధము, అనుసంధానము , తిరుప్పావై పాశుర విన్నపం తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.శ్రీ మహాలక్ష్మి అంశతో జన్మించిన గోదాదేవి ధనుర్మాస నెల రోజులు ఆరాధించి శ్రీ రంగనాథుని భర్తగా పొందినట్లు శాస్త్ర ప్రామాణికం.అంతటి మహిమాన్వితమైన ధనుర్మాసం లో స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఈతిబాధలు తొలగిపోతాయని విశ్వాసం.నెల రోజుల పాటు జరగనున్న ధనుర్మాస మహోత్సవాలను ఆలయ అర్చకులు బృందావనం ధన్వంతరాచార్య అర్చకత్వంలో కొనసాగనున్నాయి.



# కోడూరు ఎస్టీ ఏరియాలో తొలగిన నీటి సమస్య

**సర్పంచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో కొత్త బోరు వేసి మోటర్ ఏర్పాటు**





**జి.కొండూరు:డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కోడూరు గ్రామం ఎస్టీ ఏరియాలో నీటి సమస్య పరిష్కారం అయ్యింది.గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్ ఆధ్వర్యంలో కొత్త బోరు వేసి మోటర్ ఏర్పాటు చేశారు.గ్రామంలోని ఎస్టీ ఏరియాలో వాటర్ ట్యాంక్ నందు సింగల్ ఫేస్ 5 హెచ్ పి మోటర్ బోర్ గ్రౌండ్ లో నీటి నిల్వలు లేనందున మోటర్లు కాలిపోయాయని,దీంతో ఎస్టీ ఏరియాలో నీటి ఎద్దడితో ఆ ఏరియా వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ దృష్టికి తీసుకువెళ్లానని గ్రామ సర్పంచ్ వంగూరి ప్రసాద్ తెలిపారు.దీంతో వారు వెంటనే స్పందించి కొత్త బోర్ వేయడానికి మండల ప్రజా పరిషత్ నిధులు నుంచి రూ.3 లక్షలు మంజూరు చేశారన్నారు.ఆ నిధులతో కొత్త బోరు(లోతు 350 కేసింగ్ 340)వేయడం జరిగిందని వెల్లడించారు.అలాగే గ్రామ పంచాయతీ సాధారణ నిధుల నుంచి మరో రూ.1.20 లక్షల తో మోటారు గోదావరి పైపు ప్యానెల్ బోర్డు కేబుల్ వైర్ కొనుగోలు చేశామని సర్పంచ్ తెలిపారు.గ్రామానికి 3 లక్షల రూపాయలు గ్రాండ్ ని రిలీజ్ చేసినందుకు ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ కి, ఎంపీడివో రామకృష్ణ నాయక్ కు కోడూరు గ్రామ ప్రజల తరపున సర్పంచ్ ప్రసాద్ కృతజ్ఞత లు తెలియజేశారు.

# తిరుమలేశ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల మృతి చెందిన నగరాల కార్పొరేషన్ చైర్మన్ , టీడీపీ సీనియర్ నాయకుడు మరుపిల్ల తిరుమలేశ్వరరావుకుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సుజనా చౌదరి పరామర్శించారు.. మొదట ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.. తిరుమలేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.. అన్ని విధాలుగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచారు.. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజేష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గోపికా గీతం

(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

పాశురాం - 1




మార్గళి-త్తింగళ్ మదినిఱైంద నన్నాళాల్,
నీరాడ-ప్పోదువీర్ పోదుమినో నేరిళైయీర్,
శీర్-మల్?గుమాయ్?ప్పాడి-చ్చెల్వ-చ్చిఱుమీర్గాళ్,
కూర్ వేల్ కొడున్ తొళిలన్ నందగోపన్ కుమరన్,
ఏరారంద కణ్ణి యశోదై యిళం శింగం,
కార్మేని-చ్చెంగణ్ కదిర్-మతియం పోల్ ముగత్తాన్,
నారాయణనే నమక్కే పఱై తరువాన్,
పారోర్ పుగళ-ప్పడిందేలోరెంబావాయ్ ? 1 ?

ధనుర్మాసం యొక్క ప్రాముఖ్యత

మాసాలన్నింటిలోనూ మార్గశిర మాసం తన స్వరూపంగా భగవంతుడు ప్రకటించారు. మార్గశిరం అంటే మనం అనుసరించే మార్గమునకు శిరస్సు లేదా అత్యంత ముఖ్యమైన, ప్రధానమైన సమయమని భావించవచ్చు. శ్రీకృష్ణుడు అనే వృక్షానికి చల్లగానూ, వేడిగానూ ఉండని (సమశీతోష్ణ) నీడ ఎలాగో, వాసుదేవ స్వరూపమైన ఈ మార్గశిరమాసం కూడా అటువంటి సమశీతోష్ణ స్థితిలో ఉండే కాలం. మనం ఉదయాన్నే మేల్కొనే బ్రాహ్మీ ముహూర్తం ఈ సమయంలో సత్వగుణంతో నిండి, పరమ పవిత్రంగా ఉంటుంది.

ఇదే కాలంలో పైరుపంటలు విరగకాసి, ఫలించి పండినప్పుడు, ప్రకృతికి ఒక ప్రత్యేకమైన మహిమ కలుగుతుంది. అతి మనోహరమైన వెన్నెలను వెదజల్లే శుక్లపక్ష రోజున ఈ వ్రతాన్ని ప్రారంభించడం ఈ కాలాన్ని మరింత ప్రశంసించేలా చేస్తుంది.

భగవంతుని సాన్నిధ్యాన్ని కాంక్షించి, ఆయనకు ఇష్టమైన కార్యాలను చేస్తూ, ఆయనను సంతోషపరచడానికి మార్గశిరమాసం అత్యంత శ్రేష్ఠమైన సమయం అని గోపికలకు ఆండాళ్ సూచించింది.

ఆండాళ్ పిలుపు

ఆండాళ్ తన పిలుపులో, "ప్రకృతి మండలంలో ఆనందాన్ని అనుభవించేవారలారా!" అంటూ గోపికలను మేల్కొలిపింది.

ఈ పిలుపులో దాగివున్న గొప్పతనం ఏమిటంటే, నిత్య విభూతి అయిన పరమపదంలో నివసించడం కన్నా... ఇక్కడ గోకులంలో నివసించి, గోపాలునితో ఆప్యాయతతో, మమకారంతో కలసి మహదానందాన్ని అనుభవించడం అనేది మహాద్భాగ్యం అని ఆండాళ్ బలంగా విశ్వసించింది. ఈ ఉన్నతమైన భావన భక్తుల హృదయాలను ప్రభావితం చేస్తూ, ఆత్మను ముక్తి మార్గంలో నడిపించే ఒక సజీవ సందేశాన్ని అందిస్తుంది.

-రచయిత: వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేద్దాం

● జనవరి 19 నుండి 23 వరకు గుడివాడలో అండర్ -14 బాలికల కబడ్డీ పోటీలు..

పోటీల నిర్వహణపై అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో అండర్ -14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. 2026 జనవరి 19వ తేదీ నుండి 23 వరకు జరిగే పోటీలను ఐక్యంగా పనిచేస్తూ విజయవంతం చేద్దామని ఆయన అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీ నుండి ఐదు రోజులపాటు జరిగే పోటీల నిర్వహణపై స్టేడియం కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. సమావేశంలో పాల్గొన్న స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి భానుమూర్తి రాజుతో.. పలు అంశాలపై ఎమ్మెల్యే రాము మాట్లాడారు. పోటీల విజయవంతానికి ప్రభుత్వ పరంగానే కాకుండా, గుడివాడలో తాము అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులకు సౌకర్యాలతో పాటుగా, నాణ్యమైన ఆహారం అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. గుడివాడ క్రీడా కిరీటంలో స్కూల్ గేమ్స్ జాతీయ పోటీల రూపంలో మరో కలికితిరాయి చేరనుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోటీల విజయవంతానికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. క్రీడాభిమానులు, గుడివాడ ప్రజలు పోటీల్లో ప్రత్యక్షంగా పాల్గొని, క్రీడాకారులను ఉత్సాహపరచాలన్నారు. వివిధ రాష్ట్రాల నుండి క్రీడల్లో పాల్గొనే విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను ఇప్పటికే మొదలుపెట్టామని ఆయన చెప్పారు. పోటీల విజయవంతంలో ప్రభుత్వ శాఖలు కూడా భాగస్వామ్యం అవుతాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, గుడివాడ తాసిల్దార్ కిరణ్, ఎండిఓ విష్ణు ప్రసాద్, డివైఈఓ కె. రవికుమార్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్య సాయి, బాంబే శీను, వేసిపోగు ఇమ్మానియేల్, సయ్యద్ జబీన్, ఎంఈఓలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు

● కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులకు ప్రయోజనకరంగా

రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయం.. ఎమ్మెల్యే రాము





**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఏఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థునైన తనకు కళాశాలతో ఎనలేని అనుభవం ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులకు ప్రయోజనకరంగా వజ్రోత్సవ వేడుకల్లో రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఏఎన్ఆర్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. 16, 17, 18 తేదీల్లో మూడు రోజులు పాటు జరగనున్న వేడుకల తొలిరోజు రైతు సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, వ్యవసాయ శాస్త్రవేత్తలకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. సదస్సులో భాగంగా రైతులకు ఉపయోగకరంగా వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సదస్సులో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ పూర్వ విద్యార్థినైన ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, పూర్వ విద్యార్థులందరిని కలుపుకుంటూ, అందరి భాగస్వామ్యంతో మూడు రోజులు వేడుకలు కలిగించడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ఆవిర్భావానికి కారణమైన రైతులను గుర్తు పెట్టుకొని, వారికి ప్రయోజనకరంగా రైతు సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. సారవంతమైన నెలలతో మన ప్రాంతం దేశానికె ధాన్యాగారంగా ఉండేదన్నారు. ప్రస్తుతం కొన్ని ఒడిదుడుకులు ఉన్న, సీఎం చంద్రబాబు పాలన అంటేనే రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు ఉంటుందన్నారు. నేడు నిర్వహించిన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకుంటూ, వరికి ప్రత్యామ్నాయ పంటలు, యాంత్రికరణ పై దృష్టి పెట్టాలన్నారు. భూసారాన్ని పెంచడంతో పాటు లాభసాటి వ్యవసాయంపై రైతాంగం అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషక్ భారతి కోఆపరేటివ్ లిమిటెడ్ ల డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, బూరగడ్డ శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్ మరియు ఇతర పాలక వర్గ సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, పూర్వ విద్యార్థులు, వజ్రోత్సవ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాస రావు మరియు యితర సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఘనంగా గోదా రంగనాథ స్వామి వార్ల శాంతి కళ్యాణం




**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా, విఘ్నేశ్వర పూజ, పుణ్యావచనం, పంచక వ్యారాధన, గోదా రంగనాథ స్వామి వార్ల ఉత్సవమూర్తులకు విశేషముగా పంచామృత అభిషేకం, పుష్పాభిషేకం,ప్రాయశ్చిత్త హెూమం, గోదా రంగనాథ స్వామి వారి శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేసినట్లు శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోదాదేవి విగ్రహ సమర్పికులు కోటపాటి పిచ్చియ్య చౌదరి, రంగనాథ స్వామి విగ్రహ సమర్పకులు మేడికొండ రాజేష్, మేడికొండ శ్రీదేవి, ఆలయ కమిటీ అధ్యక్షులు లింగం పిచ్చేశ్వరరావు, పరుచూరి రామకృష్ణ, ఉపాధ్యక్షురాలు పొట్లూరి నాగమల్లేశ్వరి, కార్యవర్గ సభ్యులు కొల్లిపర రత్న మాణిక్యం, దొడ్డప్పనేని సుశీల, లింగినేని జయలక్ష్మి, సజ్జా రంగవర్ధిని, కామినేని శ్రీలక్ష్మి, పరుచూరి వెంకటసుబ్బమ్మ, పరుచూరి ప్రసాద్, లింగం దుర్గ,లింగం జ్యోతి, కొల్లిపర కవిత, కాట్రగడ్డ కృష్ణకుమారి, కొల్లిపర భవాని, అట్లూరి రాజశేఖర్, చలమలశెట్టి శ్రీనివాసరావు, ధనియాల అప్పారావు, నల్లగంచు రామకృష్ణ, రామిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, దొడ్డపనేని భారతీ లక్ష్మి, నర్రా సీతారత్నం, తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం



**కాకినాడ, డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం, ఈవ్‌టీజింగ్, మహిళల భద్రత, సైబర్ నేరాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మంగళవారం కాకినాడ సాలిపేట గర్ల్స్ హై స్కూల్‌లో జరిగింది. ట్రాఫిక్ పోలీసు అధికారులు విద్యార్థినిలతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై వివరించారు. జీబ్రా లైన్లు లేని చోట్ల రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించకూడదని, ఆటో వెనుకభాగంలో లేదా డ్రైవర్‌కు ఇరువైపులా కూర్చోవద్దని సూచించారు. బస్సుల్లో ఫుట్‌బోర్డ్ ప్రయాణం ప్రమాదకరమని తెలిపారు. అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. మద్యం, సిగరెట్లు, డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. ఈవ్‌టీజింగ్, హరాస్మెంట్, స్టాకింగ్ వంటి వేధింపులకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని, మహిళలకు చట్టపరమైన ప్రత్యేక రక్షణలు ఉన్నాయని తెలియజేశారు. సైబర్ నేరాలపై భాగంగా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లోన్స్, ఆన్‌లైన్ జాబ్స్, డిజిటల్ అరెస్టుల గురించి వివరించి, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 112, 1930, 1972 ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్ ఎన్. రమేష్, ట్రాఫిక్-1 ఎస్ఐ పి కిశోర్‌కుమార్‌తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనీష నగరపాలక సంస్థలో కార్యకలాపాలు అధ్యయనం



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** కాకినాడ నగరపాలక సంస్థలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా అవగాహన చేసుకునే భాగంగా శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ మనీష మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్వివి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. శిక్షణ కాలంలో భాగంగా వారం రోజుల పాటు నగరపాలక సంస్థలో రోజువారీ పరిపాలనా కార్యకలాపాలను అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాస్, ఎస్ఇ పి వెంకట్రావు, కార్పొరేషన్ మేనేజర్ సీతారాం తదితర అధికారులు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనీషను మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.

## దోనేపూడి శంకర్ తదితర నాయకులపై పెట్టిన అక్రమకేసు కొట్టివేత!

**విజయవాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** నాటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా చెత్త మీద పన్ను రద్దు చేయాలని కోరుతూ ధర్నా చేస్తున్న సిపిఐ ఎన్టీఆర్ కార్యదర్శి దోనేపూడి శంకర్ తో పాటు ఇతర సిపిఐ నాయకులపై గవర్నర్ పేట పోలీసు వారు సీసీ నెం. 3707 / 2022 అండర్ సెక్షన్ 341 , 188 , 269 , 143 R /W 149 ఐపీసీ క్రింద కేసు నమోదు చేసారు. 3 వ అడిషనల్ మేజిస్ట్రేట్ సదరు కేసును వారు విచారించి కేసును కొట్టేసారు. ప్రముఖ న్యాయవాదులు ఎన్. సాయి శంకర్, జి.వి.రాజు వాదించారు. ఈ కేసులో దోనేపూడి శంకర్ తో పాటు మూలి సాంబశివరావు, నక్క వీరభద్రరావు , సయ్యద్ అప్సర్, మన్నెం సుబ్బయ్య ఉన్నారు. ఈ సందర్భముగా శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఆచరణలో మాత్రం మొండి చెయ్యి చూపారని, ఇప్పటికైనా గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేస్తూ ప్రత్యేక జి.ఓ విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేసారు. అదే సందర్భంలో గౌరవ మేజిస్ట్రేట్ గారు ఈ కేసును కొట్టివేయడంపై హర్షం వ్యక్తం చేసారు , ఇది ప్రజా ఉద్యమాల విజయంగా అభివర్ణించారు.

## అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా సుమారు 350 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని హనుమాన్ జంక్షన్ కు చెందిన రామిరెడ్డి నాగేశ్వర రెడ్డి,లక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పితాని తారకేశ్వరావు, చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు మూల్పురి గోపీచంద్ అక్కప్రోలు సునీత ,ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

## సీపూడిలో ఎల్‌సి ప్రగతి పశువైద్య శిబిరం



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** రూరల్ మండలం సీపూడిలో లయన్స్ క్లబ్ ప్రగతి ఆధ్వర్యాన పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలకు, పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ గురించి మండల పశువైద్యులు హనుమంతరావు రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రగతి నేతలు ఉపద్రష్ట రాంబాబు, పామర్తి కేశవరావు, మహంకాళి వీరశేఖర్, అట్లూరి శశి తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రవేశద్వారానికి సరికొత్త ముస్తాబు




**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్ లోని టైలరింగ్ స్ట్రీట్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రవేశ ద్వారానికి కలర్ పెయింట్స్ మరియు విద్యుత్ దీపాలంకరణకు టైలరింగ్ స్ట్రీట్ లోని పలువురు దాతల సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు మరియు భక్తులు అందరూ కలిసి పాల్గొనారు.

## 18న ఉచిత మెగా వైద్య శిబిరం

● 40మంది ప్రత్యేక వైద్యులతో ప్రజలకు ఉచిత వైద్య సేవలు..

**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఈనెల 18వ తేది గురువారం భారీ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో 40 మందికి పైగా విభిన్న స్పెషాలిటీ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన రోగులకు ఉచిత మందులు కూడా పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా టెనెట్ డయాగ్నోస్టిక్స్, హైదరాబాద్ వారి సహకారంతో ప్రజలకు ఉచిత రక్త పరీక్షలు (ఫ్రీ బ్లడ్ టెస్టులు) నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం డా. పోట్లూరి గంగాధర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్, గుడివాడ (బస్ స్టాండ్ ఎదురు రోడ్డులో) నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లు ఈ శిబిరంలో పాల్గొననున్నారు. ఈ అవకాశాన్ని గుడివాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుడివాడ అధ్యక్షులు డా॥ మాగంటి శ్రీనివాస్ కోరారు.

## టిడ్కో లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు

-కమీషనర్ సింహాద్రి మనోహర్



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** నిర్ణీత గడువులోపు రిజిస్ట్రేషన్ చేయించుకోని లబ్ధిదారుల విషయంలో ప్లాట్లను రద్దు చేయడం జరుగుతుందని పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ హెచ్చరించారు. కమీషనరు మీడియాతో మాట్లాడుతూ టిడ్కో ప్లాట్లు కేటాయించబడిన లబ్ధిదారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ మరియు మోర్టగేజ్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు, లబ్ధిదారుల సౌకర్యార్థం కైకల కళామందిరంలో ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. లబ్ధిదారులు ఈ నెల ఆఖరి లోపు తమకు కేటాయించబడిన ప్లాట్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన మోర్టగేజ్ రిజిస్ట్రేషన్‌ను కూడా చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోపు రిజిస్ట్రేషన్ చేయించుకోని లబ్ధిదారుల విషయంలో ప్లాట్లను రద్దు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అందువల్ల, టిడ్కో ప్లాట్ల లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, తమకు అవసరమైన పత్రాలతో వెంటనే కైకల కళామందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రిజిస్ట్రేషన్ సెల్‌ను సంప్రదించి, రిజిస్ట్రేషన్ మరియు మోర్టగేజ్ ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని పురపాలక కమిషనర్ కోరారు.

## 19న హుండీల లెక్కింపు.. ఈ.వో వాసు



**గుడివాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం ఈనెల 19వ తేది (శుక్రవారం) రోజున భక్తులచే సమర్పించబడిన కానుకలు హుండీలు లెక్కించబడునని ఎగ్జికూటివ్ ఆఫీసర్ వై. శ్రీనివాసరావు (వాసు) తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు అలాగే పోలీసు, రెవెన్యూ మరియు భక్తుల సమక్షంలో తెరచి లెక్కించబడునని పేర్కొన్నారు. ఈ యొక్క హుండీ లెక్కింపు కార్యక్రమము లో పాల్గొనువారు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవలసినదిగా ఈ.ఓ. వాసు సదరు ప్రకటనలో కోరారు.



# పాలనా సౌలభ్యం కోసమే పంచాయితీల విభజన

● రహదారుల అభివృద్ధి చేసే క్రమంలో ఎక్కడా నిర్లక్ష్యం లేదు ● నిధుల లభ్యతను బట్టే పనులు చేపడుతున్నాం ● వెల్లటూరు గ్రామ సభలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





**జి.కొండూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పరిపాలనా సౌలభ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీల విభజనకు శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. జి.కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయితీ విభజనపై గ్రామసభను నిర్వహించి, గ్రామస్తుల అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజాభీష్టానికి అనుగుణంగా మాత్రమే గ్రామాల విభజన, విలీనం జరుగుతుందన్నారు. గ్రామ సభలో ప్రజల అభిప్రాయాల ప్రకారం విభజన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతున్నట్లు వెల్లడించారు. గ్రామంలో ప్రజల బహిరంగ ప్రజా ప్రయోజనాలు, గ్రామ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విభజన ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. రహదారుల అభివృద్ధి చేసే క్రమంలో ఎక్కడా నిర్లక్ష్యం లేదని,నిధుల లభ్యతను బట్టే పనులు చేపడుతున్నామని స్పష్టంచేశారు. కందులపాడు నుంచి వయా వెల్లటూరు మీదుగా గణపవరం వరకు విజయవాడ-విస్సన్నపేట ఆర్ అండ్ బి ప్రధాన రహదారి అభివృద్ధికి రూ.3.90 కోట్లు మంజూరు అయినట్లు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరలో టెండర్లు ప్రక్రియ పూర్తి కాగానే రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిం స్తారని తెలిపారు. మైలవరం నియోజకవర్గంలో పి.ఆర్ రహదారుల అభివృద్ధికి రూ.11.42 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. మైలవరం నుంచి చంద్రాల వరకు వయా వెల్వడం రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మరో రూ.6 కోట్లతో చంద్రాల ఊరి బయట వరకు అభివృద్ధి చేస్తామన్నారు. వంతెనల అభివృద్ధిపై ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. గ్రామస్తులు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు విజ్ఞప్తి చేశారు.

**సపరేటు గ్రామ పంచాయితీ కై పట్టుబట్టిన భీమవరప్పాడు, సీతారాంపురం గ్రామస్తులు:** గ్రామాల విభజన,విలీనం కార్యక్రమంలో భాగంగా వెల్లటూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా భీమవరప్పాడు గ్రామాన్ని సపరేటు పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామా నికి చెందిన పెద్దలు ప్రజలు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ని కోరగా,మా సీతారాంపురం గ్రామాన్నే సపరేటు పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామానికి చెందిన పెద్దలు, ప్రజలు ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. ఇరు గ్రామాల పెద్దలు, ప్రజల అభిప్రాయాలను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ రెండు గ్రామాల ప్రజల అభిప్రాయాల ప్రకారం విభజన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు పచ్చిగోళ్ళ బాలకృష్ణ,నెల్లూరు లీలా శ్రీనివాసరావు, కాజ బ్రహ్మయ్య, గ్రామస్తు లు, ఎన్డీఏ కూటమి నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఏడాది పాలనపై పార్టీ శ్రేణులు సంబరాలు



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** తనకు కేటాయించబడిన రాజ్యసభ సభ్యత్వాన్ని ఒక గొప్ప బాధ్యతగా స్వీకరించి, అందిన అవకాశాన్ని కాకినాడ జిల్లా ప్రజలకు సేవ చేయడానికి వినియోగిస్తున్న నాయకుడు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ , రాజ్యసభ సభ్యులు కార్యాలయం ఇన్చార్జి మేకా లక్ష్మణ మూర్తి పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్ బాబు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా కాకినాడలోని రాజ్యసభ సభ్యుల కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, సానా సతీష్ బాబు స్నేహితులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని సంబరాలు నిర్వహి ంచారు. రాజ్యసభ సభ్యుల కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తోట నవీన్, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ ఆరిగెల శ్రీనివాస్ (బున్ని) సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణ, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ పాల్గొన్నారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుల కార్యాలయం ఇన్చార్జి మేకా లక్ష్మణ్ మూర్తి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా తోట నవీన్ మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్ బాబు బాధ్యతలు స్వీకరించిన ఏడాది కాలంలో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. పదవికి గౌరవం తెచ్చే విధంగా ఆయన పని తీరు ఉందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. కార్యక్రమ అధ్యక్షుడు మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, సానా సతీష్ బాబు తనకు లభించిన పదవిని బాధ్యతగా భావించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ నగరంలో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి కృషి చేయడం, సర్పవరం గ్రామంలో మినీ స్టేడియం ఏర్పాటు, బొద్దవరం గ్రామంలో గ్రామస్తుల 40 ఏళ్ల కల అయిన వంతెన నిర్మాణం సాధించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఆయన నాయకత్వానికి నిదర్శనమన్నారు. గత 34 వారాలుగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా సుమారు 80 శాతం ప్రజా సమస్యలకు పరిష్కారం చూపి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్ బాబు ఏడాది కాలంలో కాకినాడ జిల్లాకు అనేక సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారని తెలిపారు. సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,సానా సతీష్ బాబు తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్లమెంట్ వేదికగా కాకినాడ జిల్లా సమస్యలపై తన గళాన్ని గట్టిగా వినిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి,కామాడి దశరథ్, డీఆర్‌యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్ కుమార్, న్యాయవాది నరేంద్ర, దేవ్ వెంకన్న, రామదేవ సీతయ్య దొర,తో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రంగరాయలో వసతి గృహాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

## -లోక్ సభలో కేంద్రాన్ని కోరిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన రంగరాయ వైద్య కళాశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్య విద్యార్థిని,విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్ సభలో సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాండ్స్ పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న 1.32 లక్షల కోట్ల ప్రతిపాదిత అదనపు వ్యయాన్ని జాతీయ ప్రయోజనాలతో పాటు నియోజకవర్గాల స్థాయిలో ప్రాంతీయ అవసరాలకు వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా కాకినాడ పార్లమెంట్ పరిధిలో ప్రతిష్టాత్మక రంగరాయ వైద్య కళాశాల ఆవరణలో అసంపూర్తిగా నిలిచిపోయిన వైద్య విద్యార్థుల వసతి గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రంగరాయ కళాశాలలో నిర్మాణంలో ఉన్న పీజీ లేడీస్ హాస్టల్ 35 శాతం, పీజీ జెంట్స్ హాస్టల్ 15 శాతం పనులు మాత్రమే పూర్తవగా యూజీ హాస్టల్ ఇంకా బేస్మెంట్ స్థాయిలోనే ఉందన్నారు, ప్రస్తుతం కళాశాలలో వినియోగంలో ఉన్న వసతి గృహాలు శిధిలావస్థకు చేరవడంతో వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ ఏడాది అక్టోబర్ లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి స్వయంగా పరిశీలించానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గుర్తు చేశారు. కేంద్రం తక్షణం స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన జి౦4 పీజీ లేడీస్ హాస్టల్ నిర్మాణానికి రూ. 21.25 కోట్లు, జి౦3 పీజీ జెంట్స్ హాస్టల్ నిర్మాణానికి రూ. 10.90 కోట్లు నిధులు మంజూరు చేయాలని తద్వారా విద్యార్థుల వెతలు తీరడంతో పాటు, కళాశాలలో పీజీ సీట్లు విస్తరించేందుకు దోహదపడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయ పంటలే శరణ్యం

## - ఎంపీడీవో అరుణకుమారి



**పెడన,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ప్రకృతి వ్యవసాయ పంటలను ప్రోత్సహించుటలో భాగముగా నేచురల్ పద్ధతిలో పండిన కూరగాయలను స్థానిక మండల పరిషత్ కార్యాలయము లో ఏర్పాటు చేయుట జరిగినది. ప్రతి రైతు కుడా నేచురల్ పద్ధతిలో పంటలు పండించవలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. అరుణ కుమారి సూచనలు అందించుట జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జెమిని ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సజ్జా జెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల కు 30 వేలు ఖరీదు చేసే కుర్చీ,టేబుల్ బహుకరణ....



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన గింజుపల్లి వెంకటేశ్వరరావు ( హరిదాసు జ్ఞాపకార్థం, ఆయన కుమార్డు గింజుపల్లి.వినయశేషు ( యూఎస్ ఏ) 30 వేలు ఖరీదు అయిన కుర్చీ, టేబుల్ నీ స్వామి పుల్లయ్య మోమోరియల్ బాలికల పాఠశాల కుబహుకరించడం జరిగింది. దానిని ప్రధానోపాధ్యాయు లు నక్క బాబురావుకి అందజేశారు..

# అంబేద్కర్ గురుకులంలో అపరిష్కృత సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తా

● గురుకులంలో దీర్ఘకాలిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్తా... ● సొంత నిధులతో స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తా ● కుంటముక్కల అంబేద్కర్ గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్










**జి.కొండూరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** అంబేద్కర్ గురుకులంలో అపరిష్కృత సమస్యలను వచ్చే వారం రోజుల్లో పరిష్కరిస్తానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. జి.కొండూరు మండలంలోని కుంటముక్కల గ్రామ శివారు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికలు) పాఠశాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలో తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. తల్లికి వందనం పథకం అందరికీ వర్తింప చేసారా అని ప్రశ్నించారు. అందరికీ ఈ పథకం కింద సొమ్ము జమ చేసినట్లు వారు తిరిగి సమాధానం ఇచ్చారు. భోజనం బాగుంటుందా? వారానికి ఎన్నిసార్లు నాన్ వెజ్ భోజనం పెడుతు న్నారు..? ప్రతిరోజు గుడ్డు ఇస్తున్నారా? లేదా? అని విద్యార్థినులను అడిగారు. భోజనం నాణ్యత రుచిగా ఉంటుందా? అని అడిగారు. విద్యార్థిను లు బాగానే ఉంటుందని సమాధానం ఇచ్చారు. ఇంకా ఇక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఎమ్మెల్యే విద్యార్థినులను అడిగారు. సమస్యలు ఏమీ లేవని విద్యార్థినులు చెప్పడం తో అబద్ధం చెబుతున్నారంటూ బాలికలతో మాట కలిపారు. ఐ ఐ టి విద్యార్థినులను ఇక్కడ కు తీసుకు రావడంతో గురుకుల పాఠశాల విద్యార్థినులు నిద్రపోయేందుకు ప్లేస్ సరిపోవడం లేదని, దీంతో తాము తరగతి గదుల్లోనే నిద్రించాల్సి వస్తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చలించి పోయారు. వారంలోగా సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థినుల కోరికపై ఎమ్మెల్యే స్వయంగా సెల్ఫీ తీశారు. దీన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కి పంపి ఇక్కడి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని వెల్లడించారు.

**ప్రైవేట్ స్కూళ్ళ కంటే ప్రభుత్వ స్కూళ్ళేం తక్కువ కాదు:** నేడు రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ళ కంటే ప్రభుత్వ స్కూళ్ళేం తక్కువ కాదనీ,తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువు కున్నానని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ , రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ప్రభుత్వ స్కూల్లోనే చదివా రంటూ ఎమ్మెల్యే విద్యార్థినులకు సూచించారు. ఇక్కడ చదువు కుంటున్న విద్యార్థినులలో 525 మార్కులు దాటిన ప్రతి ఒక్కరికీ స్కాలర్ షిప్స్ ఇస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యార్థినులకు తన స్వంత నిధులతో స్పోర్ట్స్ కిట్స్ ఇస్తానన్నా రు. క్రీడా మైదానం అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**గురుకులంలో సమస్యలు గుర్తించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్:** గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ డార్మిటరీ, టాయిలెట్స్, వాష్ రూమ్స్ లో వాటర్ సమస్యలు, ప్రహరీగోడ నిర్మాణం, ఐ.ఎఫ్.బి ప్యానెల్స్ ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యంలో లోపాలు,తదితర సమస్యలను గుర్తించారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**విద్యార్థినుల ప్రతిభ ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతాను:** ఇక్కడి విద్యార్థినులు జె.ఈ.ఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ లాంటి జాతీయ పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి,గురుకుల పాఠశాల అభివృద్ధి కి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆకస్మిక రాకతో గురుకుల పాఠశాల విద్యార్థినులు తమ ఆనందాన్ని వ్యక్తంచేశారు. థాంక్యూ ఎమ్మెల్యే సార్ అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు,కుంటముక్కల పిఏసిఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి, మండల పార్టీ మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవి కుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, ఎంపీడీవో బి.వి. రామకృష్ణ నాయక్, చిన నందిగామ గ్రామ సర్పంచ్ దనేకుల శ్రీకాంత్, జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు విజయ్, మైలవరం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఉపాధ్యాయినులు,ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయ జేసీ నవీన్ ఆకస్మిక తనిఖీ



**గుడ్లవల్లేరు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి కష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆకస్మికంగా మంగళవారం విచ్చేసి కార్యాలయ సిబ్బంది పని తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. కార్యాలయంలో సిబ్బంది పని చేయు రూమ్‌లు, వీడియో కాన్ఫరెన్స్ రూమ్, రికార్డు రూమ్‌లు పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు పరిష్కరించు తీరుతో పాటు పట్టాదారు పాసు పుస్తకాల అర్జీలు పరిష్కరించిన విధానాన్ని తనిఖీ చేశారు. ప్రజల నుండి వచ్చిన సాధారణ అర్జీల పరిష్కారానికి వారికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతప్తి పరిచారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.లోకరాజు, సీనియర్ అసిస్టెంట్ పొట్లూరి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమంతరావు, డీటీ కుమారి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ వద్ద పిల్లలతో పాఠశాల ఉపాధ్యాయులు....




**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** ఇటీవల అమరావతి టూర్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియాట్ వద్ద పెనుగంచిప్రోలు స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల పాఠశాల విద్యార్థుల తో కలిసి పాఠశాల ఉపాధ్యాయులు టూర్ నిర్వహించడం జరిగింది. అనంతరం సాయంత్రం పాఠశాల కు చేరుకున్నారు.

# అన్నదానం కు 10 వేల 116/ రూపాయలు విరాళం..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వెంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ వారి దేవస్థానం జరుగు అన్నదానం కు హైదరాబాబాద్ వాస్తవ్యులు పందనబోయన తిరుమలయ్య భార్య మహాలక్ష్మమ్మ శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి నిత్య అన్నదానం నకు రూ.10,116 (పదివేలనూటపదహారురూపాయలు) విరాళముగా ఆలయ సూపర్నెండెంట్ నాగేశ్వరరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శశికపూర్ లకు మంగళవారం అంద జేసినారు. వారికి అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వాదం చేసి శ్రీ అమ్మవారి తీర్థప్రసాదములు అందజేయటం జరిగినది.

# అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ అందజేసిన ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్.....



**కృత్తివెన్ను,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు కొత్తగా స్మార్ట్ మొబైల్ ఫోన్లను పంపిణీకి సిద్ధం చేయగా, మంగళవారం సిడిపిఓ సముద్ర వేణి ఆధ్వర్యంలో పెడన నియోజకవర్గ శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా స్మార్ట్ ఫోన్ లను కార్యకర్తలకు అందజేశారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలో గర్భవతులు, 0-6 ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను ఆన్లైన్ చేసేందుకు పాత మొబైల్ ఫోన్లతో ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా, ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీలకు -228, సూపర్వైజర్స్ కు -5, బి పి సి -1 చొప్పున మొత్తం 234 మొబైల్ ఫోన్స్ అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ సముద్ర వేణి, డి సి చైర్మన్ బొర్రా కాశి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భూపతి రమేష్, అంగన్వాడి సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి, కే శ్రావణి కుమారి, కె ఝాన్సీ లక్ష్మీ రాణి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు..,..

# 28 నాటి శ్రీ మహా చండీ యాగం లో భక్తులు పాల్గొనండి..

## ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి విజ్ఞప్తి





**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 16 (వార్తాప్రభ) :** పవిత్ర పుణ్యక్షేత్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో స్వయంభుగా వేలసిన శ్రీతిరుపతమ్మ అమ్మవారి, శ్రీ గోపయ్యస్వామి వార్ల దేవాలయంలో ప్రతినెల చివరలో వచ్చు" అష్టమి శుద్ధ పుష్య" తిథిలో ఈ నెల 28 న శ్రీ మహా చండియాగం నిర్వహించబడుతున్నది. ఆసక్తి దైవభక్తి గల భక్తులు ఈ యొక్క" శ్రీ మహా చండీయాగం"లో పాల్గొని మీయొక్క పూజా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోగలరని ఈవో ఒక ప్రకటనలో పోరాదు. టిక్కెట్ వేల రూ.1116 రూపాయలు మాత్రమే కౌంటర్ నందు లభించును. భక్తుల గమనించి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వార్ల కృపాకటాక్షాములు కలగాలని, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారిశ్రీ అమ్మవారి స్వామివార్లశేష వస్త్రం తీర్థ ప్రసాదములు మరియు అన్న ప్రసాదములు ఏర్పాటు చేయబడునని అమ్మవారి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహన అధికారి.బి. మహేశ్వర రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు...

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188